بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 4

సంచిక 04

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

24 జనవరి 2019, 17 జమాది ఉల్ అవ్వల్ 1440, హి.ఖ, 24 సులహ్ 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ॥రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لِلَّذِیۡنَ اتَّقَوۡا عِنۡدَ رَبِّہِمۡ جَنّٰتٌ تَجۡرِیۡ مِنۡ تَحۡتِہَا الۡاَنۡہٰرُ خٰلِدِیۡنَ فِیۡہَا وَاَزۡوَاجٌ مُّطَہَّرَۃٌ وَّرِضۡوَانٌ مِّنَ اللّٰہِ

అల్లాహ్ పట్ల భక్తి ఉన్న విశ్వాసులకు వారి ప్రభువు వద్ద ఆరామములున్నవి. వాటిని కల కల లాడించు కాలువలున్నవి. వారు అందులో సదా ఉందురు, పునీతులైన జతలున్నవి.
(ఆలే ఇమ్రాన్ :16)

సయ్యదినా హ॥రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

ప్రియులారా! ఇది ధర్మము కొరకు ధార్మిక లక్ష్యయాల కొరకు సేవ చేయు సమయమిది. ఈ సమయాన్ని అదృష్టముగా భావించుము. మరల మీకు ఈ అవకాశం చేజిక్కదు. కావున జకాత్ చెల్లించువారు ఇక్కడికే జకాత్‌ను పంపగలరు. ప్రతి ఒక్కరు వృధా ఖర్చుల నుండి తమను తాము కాపాడుకొంటూ ఆ ధనమును ధార్మిక అవసరాల కొరకు ఖర్చు చేయుము. మొత్తానికి మీరు స్వచ్ఛతను కనబర్చుము. ఫలితముగా మీరు అనుగ్రహంను పరిశుద్ధ ఆత్మను బహుమానంగా పొందుదురు గాకా!.

**ఉపదేశము: హ॥రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మన జమాఅత్ వారు దైవభీతిలో ప్రగతి సాధించాలనే ఉద్దేశంతోనే ఇక్కడ ఇన్ని రకాల ఉపదేశాలను లిఖించడం జరిగింది. ఫలితముగా వారు ప్రపంచములో వ్యాపిస్తున్న దేవుని శిక్షనుండి కాపాడబడుటకు అర్హులగుదురు గాకా!, అంతేగాకా దేవుని ప్రీతికి అర్హతను కల్పించు ఈ ధార్మికత వలన ఈ ప్లేగు వ్యాధి నుండి కాపాడబడుదురు గాకా!, అల్లాహ్ తాలా ధార్మికత గల వారిని నామమాత్రముగా గాకుండా పూర్తి స్థాయిలో కాపాడును. ప్రతి మోసగాడు, అసత్యుడు ధార్మికుడనని ప్రకటించు కొనును. కాని దేవుని సంకేతాల ద్వారా వారి ధార్మికతను నిరూపించబడిన వారే అసలైన ధార్మికులు. నేను దేవున్ని ప్రేమిస్తున్నాని ప్రతి ఒక్కరు ప్రకటణలు చేసుకోవచ్చును. కాని ఎవరి ప్రేమకు ఆకాశము సాక్ష్యమిచ్చునో వారిదే అసలైన ప్రేమ. నా ధర్మమే సత్యమైనది ప్రతి ఒక్కరు వాగ్దానం చేస్తుంటారు. ఎవరికైతే ఈ ప్రపంచంలోనే కాంతి లభించునో వారి ధర్మమే సత్యమైనది. మోక్షం లభించునని ప్రతి ఒక్కరు వాగ్దానాలు చేస్తుంటారు, కాని ఈ ప్రపంచములోనే మోక్షపు చిహ్నాలను చూసినవారే అసలైన మోక్షకులు. అందుకే మీరు దేవుని ప్రీతిపాత్రులగుటకు ప్రయత్నించుము. ఫలితముగా మీరు అన్ని రకాల ఆపదల నుండి కాపాడబడుదురు గాకా!. పరిపూర్ణ ధార్మికుడు ప్లేగు వ్యాధి నుండి రక్షించబడును. ఎందుకనగా అతడు దేవుని ఆశ్రయంలో ఉన్నాడు. అల్లాహ్ తాలా ప్లేగు వ్యాదిని గూర్చి తెలిపిన విషయాలన్నింటిని మీరు ఆలకించారు. అది ఒక ఉగ్రశిక్ష. కావున మీరు ఆ నరకం నుండి కాపాడబడుటకు మీరు సంపూర్ణ ధార్మికులుగా మారుము. ఎవరైతే నిజాయితిగా నన్ను అనుసరించెదరో, వారిలో ఎలాంటి మోసము లేకున్నచో, సోమరితనం, నిర్లక్ష్యం లేకున్నచో, సత్కార్యములతో పాటు చేదును కలుపని వారు తప్పకుండా కాపాడబడుతారు. కాని ఎవరైతే ఈ సన్మార్గాపు దారిలో నిర్లక్ష్యంతో అడుగులు వేయుదురో, ధార్మికతను పూర్తి స్థాయిలో అలవర్చుకొనరో, ప్రపంచ కార్యకలాపాలో మునిగిపోవుదురో వారు స్వయముగా తమను తాము కష్టాలలో నెట్టుకొను వారగుదురు. అన్ని మార్గాలలో దేవుని పట్ల విధేయతను ప్రదర్శించుము. ప్రతి ఒక్కరు తమను తాము బైఅత్‌లో చేర్చుకున్నవారగుదురో వారందరికి ఇప్పుడు అవకాశం గలదు. వారు తమ ధనముతో ఈ పరంపరకు సహకరించగలరు. ఏ వ్యక్తి అయితే ఈ జమాఅత్ కార్యకలాపాలకు ఒక పైసా చెల్లించు స్థోమతను కల్గి ఉండునో వారు ప్రతి నెల క్రమం పత్పకుండా ఒక పైసను చెల్లించవలెను. ఎవరైతే ఒకరూపాయి చెల్లించు స్థోమతను కల్గి ఉంటారో వారు తప్పకుండా ప్రతి నెల ఒక రూపాయిని చెల్లించగలరు. ఎందుకనగా లంగర్‌ఖాన ఖర్చులే కాకుండా అనేక ధార్మిక కార్యక్రమాలు కూడ నిర్వహించవలసి యున్నది. వందల మంది అతిథులు వస్తున్నారు. కాని వారికి కల్పించవలసిన విధముగా సౌకర్యాలు కల్పించబడడం లేదు. మంచాలు సరిగా లేవు. మస్జిద్‌ను కూడ పెంచవలసి యున్నది. రచనలు, ప్రచరణల కార్యక్రమములు కూడ నిర్వహించవలసి యున్నది. వ్యతిరేకుల నిర్వహన పరంగా చాలా బలహీనంగా కొనసాగుతుంది. క్రైస్తవులు 50వేల సంచికలను, ధార్మిక ప్రతులను ప్రచురించారు. మన వైపు నుండి ప్రతి నెల చివరికి ఒక వెయ్యి సంఖ్యలో కూడ ప్రచురించబడడం లేదు. ఈ విషయాలకై ప్రతి బైఅత్ చేసిన వ్యక్తి తమ శక్తి సామార్థ్యములకు అనుగుణముగా సహకరించవలెను. ఫలితముగా అల్లాహ్ తాలా కూడ వారికి సహకరించును. ఎందుకనగా చాలా కాలం వరకు వేచి ఉండి ఎంత మొత్తంలో సహాయం అందునో తెలియక సతమతమయ్యే బదులు కొద్ది మొత్తంలోనైన సరే ప్రతి నెల క్రమం తప్ప కుండా ఆర్థిక సహాయం చేసినచో అలాంటి సహాయం ఎంతో మిన్న. ప్రతి వ్యక్తి సత్యత వారి సేవలను బట్టి అంచన వేయబడును. ప్రియులారా! ఇది ధర్మము కొరకు ధార్మిక లక్ష్యయాల కొరకు సేవ చేయు సమయమిది. ఈ సమయాన్ని అదృష్టముగా భావించుము. మరల మీకు ఈ అవకాశం చేజిక్కదు. కావున జకాత్ చెల్లించువారు ఇక్కడికే జకాత్‌ను పంపగలరు. ప్రతి ఒక్కరు వృధా ఖర్చుల నుండి తమను తాము కాపాడుకొంటూ ఆ ధనమును ధార్మిక అవసరాల కొరకు ఖర్చు చేయుము. మొత్తానికి మీరు స్వచ్ఛతను కనబర్చుము. ఫలితముగా మీరు అనుగ్రహంను పరిశుద్ధ ఆత్మను బహుమానంగా పొందుదురు గాకా!. ఎందుకనగా ఈ జమాఅత్‌లో చేరిన వారి కొరకు ఈ బహుమానాలను సిద్ధం చేసి ఉంచడం జరిగింది.

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 82-83)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస మరియు హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) మరియు వారి సోదరులు హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్, హజ్రత్ హుసైన్ బిన్ హారిస్‌లతో కలసి మక్కా నుండి ప్రస్థానం చేసిరి. ప్రయాణం మొదలు పెట్టుటకు ముందు వీరు నజజ్ వాదిలో కలుసుకుందామని అనుకున్నారు. కాని హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస వెనుకుండి పోయారు. ఎందుకనగా వారు ప్రయాణం చేస్తుండగా పాము కాటేసింది. ముందుకు వెళ్ళిన వారికి మరుసటి రోజు హజ్రత్ మిస్తహ్ బిన్ హారిస్‌కు పాము కాటేసిన విషయం తెలిసింది. వెంటనే వారు వెనుదిరిగి వారి వద్దకు చేరుకొని వారిని వెంట తీసుకొని మదీనా చేరుకున్నారు. వీరందరు మదీనాలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ సల్మా ఇంట్లో బస చేశారు.

హజ్రత్ మిస్తహ్ మంచి చెడులు బాగోగులు హజ్రత్ అబూబకర్ (రజి) చూసేవారు. వారి బాధ్యతను హజ్రత్ అబూబకర్ (రజి) నెరవెర్చేవారు. కాని హజ్రత్ ఆయిషాపై నింద మోపినప్పుడు, నిందించువారిలో మిస్తహ్ కూడ ఉన్నారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఇకపై ఇతని మంచి చెడులను నేను చూడనని ప్రమాణము చేయగా ఈ సూక్తి అవతరించినది.

" నిబంధనలతో కూడిన భవిష్యవాణులు (ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం, దుఆ, దానధర్మాలు మొ॥ వాటి ద్వారా తప్పించు సులక్షణాలను అల్లాహ్ తాలా తన స్వభావంతో ఇనుమడింప జేసుకున్నాడు. కావున మానవునికి కూడ అతడు ఈ లక్షణాన్నే అలవర్చుకొనునట్లు చేశాడు. " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని తెల్పుచూ వాగ్దాన, నిబంధనల మధ్యగల తేడాలను వివరించారు. వారిట్లు తెల్పిరి. "ఖుర్ఆన్ షరీఫ్ మరియు హదీస్‌లలో పేర్కొనట్లుగా దాంబికులు కేవలం ఈర్ష్యతో వాస్తవానికి భిన్నముగా ఒక నిందను హజ్రత్ ఆయిషా (రజి) పై మోపారు. ఈ నిందారోపణను కొంత మంది అమాయక అనుచరులు కూడ చేశారు." వీరి లక్ష్యం విపత్తును సృష్టించడం కాదు. అమాయకత్వం వలన అలా చేశారు. " వారిలో ఒక అనుచరుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఇంట్లో రెండు సమయాలలో భోజనం చేసేవారు, వారి ఈ తప్పిదము వలన హజ్రత్ అబూబకర్ (రజి) అతను చేసిన ఈ తప్పుకు శిక్షగా ఇకపై నేను అతనికి ఎన్నడు భోజనం పెట్టనని నిబంధనపూరిత వాగ్దానమును చేశారు. అప్పుడు ఈ సూక్తి అవతరించినది. వల్ యఅఫూ వల్ యస్‌ఫహూ అలా తుహిబ్బూన అన్ యఘ్‌ఫిరల్లాహు లకుం, వల్లాహు ఘఫూరుర్రహీం. (అన్నూర్ :23) అప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) తన ప్రతిజ్ఞను విరమించుకున్నారు. క్రమం తప్పకుండా భోజన ఏర్పాట్లు చేశాడు. అందుకే ఇస్లామి సుగుణాలలో ఉన్నదేమనగా, ఒకవేళ నిబంధనలతో కూడిన ఒక ప్రతిజ్ఞ చేసినచో దానిని విరమింపజేయడం సులక్షణాలలో లెక్కింపబడుతుంది.

వాగ్దానం అనేది మంచి చెడులను ఆలోచించి చేయునట్టి ఒక ప్రతిజ్ఞ. దీనిని నెరవేర్చుట తప్పనిసరి. దీనిని నెరవేర్చనిచో ప్రశ్నించబడును, కొన్ని సమయాలలో జరిమాన కూడ విధించబడును.

ఒక ఖుత్బాలో కూడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. హజ్రత్ ఆయిషాపై నింద మోపినందుకు ముగ్గురికి కొరడా దెబ్బలు పడెను. వారిలో ఒకరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానపు ప్రముఖ కవి హస్సాన్ బిన్ సాబిత్, రెండవ అనుచరులు హజ్రత్ అబూబకర్ చిన్నమ్మ కుమారుడు మరియు హజ్రత్ ఆయిషా (రజి) పిన్నాన అయినటువంటి మిస్తహ్ బిన్ ఉసాస, ఇతడు చాలా పేదవాడు. అందుకే హజ్రత్ అబూబకర్ (రజి) ఇంట్లోనే ఉండేవారు. అక్కడే భోజనం చేసేవారు, హజ్రత్ అబూబకర్ (రజి) స్వయంగా వారికి దుస్తువులు కూడ కుట్టించేవారు. మూడవ వ్యక్తి మరొక అనుచరురాలు. ఈ ముగ్గురికి శిక్ష విధించబడెను.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 14 డిసంబర్ 2018 ( 14 ఫతహ్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

అనుచరుల ప్రస్థానములో భాగంగా నేడు నేను హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస గురించి ప్రస్తావింతును. వారి నామము ఔఫ్ కాగా మిస్తహ్ బిరుదు. వారి తల్లి హజ్రత్ ఉమ్మె మిస్తహ్ సల్మా బిన్ సఖ్‌ర్. ఆమె హజ్రత్ అబూబకర్ చిన్నమ్మ రాయితా బన్తె సఖ్‌ర్ కుమార్తె. (అల్ అసాబ సంపుటి 6, పుట 74, మిస్తహ్ బిన్ ఉసాస(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)(ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 150, మిస్తహ్ బిన్ ఉసాస (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మితయ్ బెహ్‌రూత్ 2003) (ఇస్తియాబ్ సంపుటి 4, పుట 1472, మిస్తహ్ బిన్ ఉసాస (రజి) (ప్రచురణ దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992).

హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస మరియు హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) మరియు వారి సోదరులు హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్, హజ్రత్ హుసైన్ బిన్ హారిస్‌లతో కలసి మక్కా నుండి ప్రస్థానం చేసిరి. ప్రయాణం మొదలు పెట్టుటకు ముందు వీరు నజజ్ వాదిలో కలుసుకుందామని అనుకున్నారు. కాని హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస వెనుకుండి పోయారు. ఎందుకనగా వారు ప్రయాణం చేస్తుండగా పాము కాటేసింది. ముందుకు వెళ్ళిన వారికి మరుసటి రోజు హజ్రత్ మిస్తహ్ బిన్ హారిస్‌కు పాము కాటేసిన విషయం తెలిసింది. వెంటనే వారు వెనుదిరిగి వారి వద్దకు చేరుకొని వారిని వెంట తీసుకొని మదీనా చేరుకున్నారు. వీరందరు మదీనాలో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ సల్మా ఇంట్లో బస చేశారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 37, ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస మరియు జైద్ బిన్ ముజైన్ మధ్య సోదరభావంను నెలకొల్పారు. హజ్రత్ మిస్తహ్ బదర్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 39, మిస్తహ్ బిన్ ఉసాస(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ప్రస్థానమునకు 8 నెలల అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్‌నకు 60 మంది మరో కథనము ప్రకారము 80 మంది సైనికులనిచ్చి పంపిరి. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తెల్లటి పతాకము సిద్ధము చేసిరి. ఒక పతాకమును సిద్దం చేసిరి. దానిని మిస్తహ్ బిన్ ఉసాస ఎత్తుకొనిరి. ఖురైషీయుల వ్యాపార బృందమును మార్గమధ్యలో నిలువరించుట ఈ బృంద ఉద్దేశము. ఖురైషుల వ్యాపార బృందానికి అబూసుఫ్యాన్ నాయకుడు. కొందరు మాత్రం అక్రమ బిన్ అబూ జహల్ అని పేర్కొన్నారు. మరి కొందరు మిక్రాజ్ బిన్ హఫస్ అని పేర్కొన్నారు.

ఈ బృందంలో 200 మంది ధనమును తీసుకొని వెళ్ళుచున్నారు. అనుచరుల బృందం వారిని రాబిఘ్ అనే ప్రాంతంలో ఎదురుపడ్డారు. ఆ ప్రాంతాన్ని వద్దాన్ అని కూడ పిలుస్తారు. ఈ బృందము కేవలం వ్యాపార బృందము కాక యుద్ధ సమాగ్రి కూడ కలిగివుండెను. ఈ వ్యాపారము ద్వారా వచ్చిన ఆదాయమును ముస్లిములకు వ్యతిరేకంగా యుద్ధములో ఉపయోగించాలని భావించారు. ఎందుకనగా వారు అన్ని విధాలా సిద్ధమైనారని సంఘటనల ద్వారా తెలుస్తుండెను. వీరిరువురు అక్కడికి చేరుకున్నప్పుడు బాణములు విసురుకొనుట తప్ప మరేమి పోటీ సంభవించలేదు. యుద్ధము కొరకు విడిగా ఎదురు పడలేదు. ఇంతకు ముందు కూడ ఈ సంఘటనను ఒక అనుచరుని ప్రస్తావంలో ప్రస్తవించడం జరిగింది. ముసల్మానుల వైపు నుండి మొదటిసారిగా బాణం విసిరిన అనుచరుడు హజ్రత్ సాఅద్ బిన్ అబి వకాస్ (రజి). ముసల్మానుల నుండి మొదటిసారిగా బాణం విసరడం జరిగింది. ఈ సందర్భమున హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్, హజ్రత్ అయినా బిన్ ఘజ్వాన్ అనే అనుచరులకు అవకాశము లభించగానే అన్యారాధకుల పక్షమును వీడి ముస్లిములలో కలిసిపోయిరి. ఎందుకనగా వీరిద్దరు ఇస్లాం స్వీకరించి యుండిరి. పైగా వారు ముసల్మానులలో కలసి పోవాలని చూశారు. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ నేతృత్రంలో ఇది రెండవ సైనిక చర్య. బాణాలు విసురుకోన్న తరువాత ఇరు పక్షాల వారు వెనుదిరిగారు. ముసల్మానుల ప్రభావం అన్యారాధులపై ఎంతగా పడినదనగా వారు ముసల్మానులకు చాలా పెద్ద సైన్యం సహాయము చేయుటకు సిద్ధముగా ఉన్నది. అందువలన వారు భయభ్రాంతులతో పారిపోయిరి. ముస్లిములు కూడ వారిని వెంబడించలేదు. (సీరత్ హల్బియా, సంపుటి 3, పుట 215-216, సిరియ ఉబైదహ్ బిన్ హారిస్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)(సీరత్ ఇబ్నే హష్షామ్ సంపుటి 1, పుట 592, సిరియ ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) ప్రచురణ ముస్తఫల్ బాబి మిసర్ 1955) (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 12, హిజ్రి 1వ సంవత్సరము, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987) ఎందుకనగా యుద్ధము చేయు ఉద్దేశము లేకుండెను. కేవలం అడ్డుకోవడమే లక్ష్యం. ఒకవేళ ముసల్మానులకు వ్యతిరేకముగా ఏదేని హూవ్యం రచించుచున్నచో ముసల్మానులు కూడ ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉన్నారనే గుణపాఠంను వారికి నేర్పడం కొరకే ఈ ప్రయత్నం చేయడమైనది.

ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ సందర్భమున హజ్రత్ మిస్తహ్, ఇబ్నె ఇల్యాస్‌నకు 50 వస్ఖ్ (సుమారు 6525 కిలోలు) ధాన్యమును ఇచ్చిరి. (ఆ కాలంలో యుద్ధంలో పొందిన సంపదను యుద్ధవీరులలో పంచిపెట్టేవారు. ఈ విషయం తిబ్రీలో వ్రాసియున్నది) 56 సం॥ల వయసులో 34 హిజ్రిలో హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. మరికొందరి దృష్టిలో వీరు హజ్రత్ అలీ ఖిలాఫత్ కాలము వరకు బ్రతికి వుండిరి, హజ్రత్ అలీతో కలిసి సఫ్ఫైన్ యుద్ధములో పాల్గొనిరి, అదే సం॥ 37 హిజ్రి సం॥లో మృతి చెందిరి.

(అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 39, మిస్తహ్ బిన్ ఉసాస(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)(అల్ అసాబ సంపుటి 6,పుట 74, మిస్తహ్ బిన్ ఉసాస (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మిమయత్ బెహ్రూత్ 1995)

హజ్రత్ మిస్తహ్ మంచి చెడులు బాగోగులు హజ్రత్ అబూబకర్ (రజి) చూసేవారు. వారి బాధ్యతను హజ్రత్ అబూబకర్ (రజి) నెరవెర్చేవారు. కాని హజ్రత్ ఆయిషాపై నింద మోపినప్పుడు, నిందించువారిలో మిస్తహ్ కూడ ఉన్నారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఇకపై ఇతని మంచి చెడులను నేను చూడనని ప్రమాణము చేయగా ఈ సూక్తి అవతరించినది.

وَلَا يَأْتَلِ أُولُوا الْفَضْلِ مِنكُمْ وَالسَّعَةِ أَن يُؤْتُوا أُولِي الْقُرْبَىٰ وَالْمَسَاكِينَ وَالْمُهَاجِرِينَ فِي سَبِيلِ اللَّهِ ۖ وَلْيَعْفُوا وَلْيَصْفَحُوا ۗ أَلَا تُحِبُّونَ أَن يَغْفِرَ اللَّهُ لَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ۝

(అన్నూర్:23) అనగా మీలో ఘనతగలవారు, ధనికులు తమ బంధువులకు గాని, బీదవారికి గాని అల్లాహ్ మార్గములో ప్రస్థానము చేయువారికి గాని ఏమియును ఇవ్వమని ప్రమాణము చేయరాదు. వారు క్షమించవలెను. చూసిచూడనట్లు వ్యవహరించవలెను. అల్లాహ్ వరములు మీకు ఇవ్వవలెనని మీరు కోరరా? అల్లాహ్ గొప్ప వరప్రదాత, పరమ కారుణ్యమూర్తి.

మొత్తానికి ఈ సూక్తి అవతరించినది. అందువలన హజ్రత్ అబూబకర్ మరల వారి బాధ్యతను తీసుకోవడం మొదలు పెట్టిరి. అల్లాహ్ తఆలా హజ్రత్ ఆయిషా నిర్దోషిత్వము తెలిపినప్పుడు నిందించువారికి శిక్ష కూడ విధించబడెను. కొన్ని కథనముల ప్రకారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషాపై నింద మోపిన వారికి శిక్ష విధించినవారిలో హజ్రత్ మిస్తహ్ కూడ వుండిరి. (అల్ అసాబ సంపుటి 6, పుట 74, మిస్తహ్ బిన్ ఉసాస(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).

ఈ ఇఫక్ నిందారోపణ చేయు సంఘటన ఒక చారిత్రాత్మక సంఘటన. చాలా విశిష్టమైన సంఘటన. చరిత్ర పరంగా కాకపోయినను, ఇదొక ప్రముఖ సంఘటన, ఇందులో ముసల్మానులకు ఒక గుణపాఠం కూడ గలదు. దీనిని గూర్చి ఎంతో వివరముగా పొందుపర్చబడింది. ఈ విషయంపై అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఒక సూక్తిని కూడ అవతరింపజేశాడు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు.

" నిబంధనలతో కూడిన భవిష్యవాణులు ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం, దుఆ, దానధర్మాలు మొ॥ వాటి ద్వారా తప్పించు సులక్షణాలను అల్లాహ్ తాలా తన స్వభావంతో ఇనుమడింప జేసుకున్నాడు. కావున మానవునికి కూడ అతడు ఈ లక్షణాన్నే అలవర్చుకొనునట్లు చేశాడు. " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయాన్ని తెల్పుచూ వాగ్దాన, నిబంధనల మధ్యగల తేడాలను వివరించారు. వారిట్లు తెల్పిరి. "ఖుర్ఆన్ షరీఫ్ మరియు హదీస్‌లలో పేర్కొనట్లుగా దాంబికులు కేవలం ఈర్ష్యతో వాస్తవానికి భిన్నముగా ఒక నిందను హజ్రత్ ఆయిషా (రజి) పై మోపారు. ఈ నిందారోపణను కొంత మంది అమాయక అనుచరులు కూడ చేశారు." వీరి లక్ష్యం విపత్తును సృష్టించడం కాదు. అమాయకత్వం వలన అలా చేశారు. " వారిలో ఒక అనుచరుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఇంట్లో రెండు సమయాలలో భోజనం చేసేవారు, వారి ఈ తప్పిదము వలన హజ్రత్ అబూబకర్ (రజి) అతను చేసిన ఈ తప్పుకు శిక్షగా ఇకపై నేను అతనికి ఎన్నడు భోజనం పెట్టనని నిబంధనపూరిత వాగ్దానమును చేశారు. అప్పుడు ఈ సూక్తి అవతరించినది. వల్ యఅఫూ వల్ యస్‌ఫహూ అలా తుహిబ్బూన అన్ యఘ్ఫిరల్లాహు లకుం, వల్లాహు ఘపూరుర్రహీం. (అన్నూర్ :23) అప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) తన ప్రతిజ్ఞను విరమించుకున్నారు. క్రమం తప్పకుండా భోజన ఏర్పాట్లు చేశాడు. అందుకే ఇస్లామి సుగుణాలలో ఉన్నదేమనగా, ఒకవేళ నిబంధనలతో కూడిన ఒక ప్రతిజ్ఞ చేసినచో దానిని విరమింపజేయడం సులక్షణాలలో లెక్కింపబడుతుంది. (నిబంధనలతో కూడిన ప్రతిజ్ఞ అనగా) ఉదా॥ తప్పు చేసినందున ఒక యజమాని తన సేవకున్ని 50 చెప్పుదెబ్బలు కొడతానని ప్రతిజ్ఞ చేసినప్పుడు ఆ సేవకుడు తన తప్పును క్షమించమని వేడుకున్నప్పుడు, ప్రాధేయపడినప్పుడు అతన్ని క్షమించడం ఇస్లామీయ సాంప్రదాయమనబడును. ఫలితముగా మానవులు కూడ దైవజనులుగా మారిపోవుదురు. కాని ఏదేని వాగ్దానం చేసినచో దానిని నెరవేర్చుట తప్పనిసరి. చేసిన వాగ్దానంను నెరవేర్చనిచో ప్రశ్నించబడును, కాని చేసిన నిబంధపూరిత వాగ్దానానికి ఎలాంటి ప్రశ్నించడం ఉండదు." ( బరాహీనే అహ్మదియ్యా భాగం 5, అనుబంధం, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 181)

వాగ్దానం అనేది మంచి చెడులను ఆలోచించి చేయునట్టి ఒక ప్రతిజ్ఞ. దీనిని నెరవేర్చుట తప్పనిసరి. దీనిని నెరవేర్చనిచో ప్రశ్నించబడును, కొన్ని సమయాలలో జరిమాన కూడ విధించబడును.

బుఖారి కథనము మేరకు ఇఫక్ సంఘటనను హజ్రత్ ఆయిషా ఇట్లు తెలిపిరి. ఆం‌హ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సమయమున తమ భార్యల మధ్య (చిట్టి) పోటీ వేయగా ఎవరి పేరు వచ్చునో వారిని తమ వెంట తీసుక వెళ్ళేవారు. కావున ఈ విధానం ప్రకారమే వారు ఒక యుద్దానికి వెళ్ళ వలసి యుండగా వారు చిట్టీ వేశారు. అందులో నా .ఏరు వచ్చింది. కనుక నేను వారి వెంట వెళ్ళితిని. అప్పటికి ముసుగు ధరించు ఆదేశము అవతరించియుండెను. నేను పాల్కీలో కూర్చునే దానిని. పాల్కీతో సహా నన్ను ఎత్తుకొని తీసుకెళ్ళేవారు. ఇలాగే మేము ప్రయాణము చేసివుంటిమి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధము ముగిసిన తర్వాత మేము తిరుగు ప్రయాణములో వుండగా మదీనాకు సమీపమునకు చేరినప్పుడు ఒక రోజు రాత్రి బయలు దేరుటకు వారు ఆదేశించిరి. బయలు దేరాలని ప్రజలు అంటుండగా నేను బహిర్భూమికి వెళ్ళితిని. తిరిగి నేను నా పాల్కి వద్దకు రాగా ఝఫ్ఫార్ అనబడు నా నల్లటి వజ్రముల కంఠాభరణము పడిపోయినట్లు నేను చూసుకుంటిని. నా కంఠాభరణమును వెతుకుటకు నేను తిరిగి వెనక్కి వెళ్ళిపోగా వెతుకుటలో నాకక్కడ కొంత ఆలస్యమయ్యెను. నా ఒంటెను సిద్ధము చేయు వ్యక్తులు వచ్చి నా పాల్కీని ఎత్తుకొని నేను ప్రయాణించే నా ఒంటెపై పెట్టిరి. కాని పాల్కీ ఖాళీగా వుండెను.ఆ కాలంలో మహిళలు చాలా తేలికగా ఉండేవారు. తక్కువ బరువు ఉండేవారు. వారి శరీరంపై మాంసం అధికముగా ఉండేది కాదు. వాళ్ళు చాలా తక్కువగా అహారం తీసుకునేవారు. ప్రజలు పాల్కీని ఎత్తుకున్నప్పుడు అది తేలికగా ఉన్నదన్న విషయాన్ని గమణించలేక పోయారు. ఈ పాల్కీ తేలికగా ఉన్నదనే విషయాన్ని వారు గమణించలేకపోయారు. నాది పిన్న వయస్సు, కావున నేను చాలా సన్నగా వున్నందున నేను అందులోనే వున్నానని వారు భావించిరి. వారు ఒంటెను కూడ లేపి నడిపించి, వారు కూడ బయలు దేరిరి. నాకు నా కంఠాభరణము దొరికిన తరువాత నేను విడిది సైన్యం వద్దకు చేరుకునే సమయానికి సైన్యమంతా అక్కడి నుండి వెళ్ళిపోయినది. అక్కడ ఎవరు లేకుండిరి. కనుక నేను నా స్వంత విడిది స్థలానికి కూడ వెళ్ళి వారు పాల్కీలో నేను లేనట్లు గమనించినప్పుడు వారే తిరిగి ఇక్కడి వస్తారని భావించి అక్కడే కూర్చొంటిని. ఇంతలోనే నాకు నిద్ర పట్టినది.

సఫ్వాన్ బిన్ ముఅత్తల్ సుల్మీ జక్వాని సైన్యము వెనుక వచ్చేవారు. ఒక వ్యక్తిని ఆలస్యముగా రమ్మని నియమించేవారు. అలా వారు బస చేసిన ప్రాంతంలో ఏమైన సామాగ్రి పడిపోయినదా లేదా అని చూసుకునే వచ్చేవారు. వారు ఉదయం అక్కడ ఉన్నటువంటి డేరా వద్దకు వచ్చి అక్కడ నిద్రలో పడివున్న ఒకరిని చూసి , వారి వద్దకు చేరుకొనిరి. ముసుగు ధరించుకు ముందు వారు నన్ను చూశారు కావున నన్ను చూడగానే వారు **ఇన్నా లిల్లాహ్** చదివిరి. వారు ఇన్నా లిల్లాహ్ చదవగా నేను మేల్కొంటిని. వారు తమ ఒంటె దగ్గరికి తీసుకొచ్చి కూర్చోబెట్టిరి. నేను దానిపై కూర్చొంటిని. వారు ఒంటె ముకుతాడు పట్టుకొని నడిచిరి. మధ్యాహ్నము ప్రజలు తమ తమ గుడారములలో విశ్రాంతి తీసుకొనుటకు సిద్ధమగుచుండగా మేము సైన్యము వద్దకు చేరుకొంటిమి. అప్పుడు నాశనమయ్యేవారు నాశనమైరి. అనగా ఈ విషయము చూచి నిందలు మోపడం మొదలు పెట్టిరి. తప్పుడు విషయాలను హజ్రత్ ఆయిషా (రజి)కు అంటగట్టిరి.

మరల ఇట్లు తెల్పిరి. ఈ నిందకు కేంద్రబిందువుగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ నిలిచెను. మేము మదీనా చేరుకుంటిమి. అక్కడ నేను ఒక నెల రోజుల వరకు అనారోగ్యముతో బాధపడితిని. నింద గురించి ప్రజలు గుసగులాడుకుండిరి. నేను అనారోగ్యములో వున్నప్పుడు నాకు అనుమానం కలిగించిన విషయము ఏమనగా ఈ అనారోగ్యములో నబీ సల్లల్లాహు అలైహి వసల్లం గతము మాదిరిగా నాతో చనువుగా వుండేవారు కాదు. వారు లోపలికి వచ్చి కేవలం అస్సలాము అలైకుమ్ అని, ఇప్పుడామె ఎలా ఉన్నదని మా తల్లిదండ్రలను అడిగి తెలుసుకునే వారు. ఈ నింద గురించి నాకు ఏమియును తెలియకుండెను. చివరికి నేను స్వస్థత పొంది ఆరోగ్యమును పొందాను. ఒకరోజు నేను ఉమ్మే మిస్తహ్‌తో కలసి మనాసిహ్ ప్రాంతానికి బహిర్భూమికి వెళ్ళితిని. మేము రాత్రి వేళలోనే వెళ్ళేవారము. ఈ సంఘటణ మేము మా ఇండ్లలలో, మా ఇంటి సమీపంలో మరుగుదొడ్లను నిర్మించని కాలం నాటిది. ఆ కాలంలో ప్రజలు బహిర్భూమికి బయటికి వెళ్ళేవారు. మహిళలు రాత్రివేళలో ఎటువైపు అంధాకారం ఉండునో అటువైపు బహిర్భూమికి వెళ్ళేవారు. మరుగుదొడ్లు నిర్మించనంత వరకు మేము కూడ ఇతర అరబ్ ప్రజల వలే రాత్రివేళలో బయటికి, అడవి ప్రాంతానికి బహిర్భూమికి వెళ్ళేవారము. ఒక రాత్రి ఉమ్మె మిస్తహ్ బిన్ అబి రహమ్‌తో కలిసి నేను బహిర్భూమికి వెళ్ళితిని. ఇంతలోనే ఆమెకు ఆమె కొంగు తగలడం వలన తట్టు తగిలెను. మిస్తహ్ దురదృష్టుడని ఆమె అప్పుడనెను. నీవెంత చెడుగా మాట్లాడినవని నేనన్నాను. బదర్ యుద్ధములో పాల్గొన్న వ్యక్తి గురించి నీవిలా మాట్లాడుతావా అని నేనంటిని. ప్రజలు నిందించుచున్న విషయమును నీవు వినలేదా ఓ అమాయక అమ్మాయి అని ఆమె బదులిచ్చెను. ఇటువంటి ఆరోపణ నీపై చేయబడుచున్నదని అప్పుడామె తెలిపెను. అనారోగ్యము నుండి ఇప్పుడిప్పుడే స్వస్థత కలిగినను బలహీనత వుండెను. ఇది విని నా వ్యాధి ముదిరెను.

నేను ఇంటికి తిరిగి రాగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్దకు వచ్చి అస్సలాము అలైకుమ్ అని ఇప్పుడు నీవెలా వున్నావని అడిగిరి. నా తల్లిదండ్రుల వద్దకు వెళ్ళుటకు నాకు అనుమతి ఇవ్వగలరని నేను కోరితిని. నేను నా తల్లిదండ్రుల వద్దకు చేరుకొని ప్రజలు ఏమి మాట్లాడుకుంటున్నారో తెలుసుకోవాలని భావించాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతినిచ్చిరి. అప్పుడు నేను మా పుట్టింటికి చేరుకొని ప్రజలు నా గురించి ఏమి మాట్లాడుకుంటున్నారని నేను నా తల్లిని అడిగితిని. ఓ బిడ్డా! ఈ విషయము వలన నీవు బాధపడకు. ఒక వ్యక్తికి అందమైన భార్య వుండగా, అతడు ఆమెను ప్రేమించుచుండగా, అతనికి ఇతర భార్యలు కుడ వున్నప్పుడు ఆమెకు వ్యతిరేకంగా మాట్లాడకపోవడం చాలా అరుదు. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. నేను ఆ రాత్రి ఎలా గడిపినాననగా ఉదయం వరకు నా కన్నీళ్ళు ఆగలేదు. రాత్రంతా నాకు నిద్ర పట్టలేదు. నేను రోధించుచుంటిని.

నేను ఉదయం లేవగా తన భార్య గురించి అలీ బిన్ తాలిబ్, ఉసామ బిన్ జైద్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలిపించిరి. దైవ సందేశం అందుటలో ఆలస్యమయ్యేను కావున తన భార్య విషయంలో వారిని సలహా అడుగుటకు వారిద్దరిని పిలిచిరి. అనగా నిందారోపణలు ఉన్నందునా భార్యను నిఖాలో ఉంచుకోవాలా? లేదా? అని నిర్ణయించుటకు వారిని పిలిపించిరి. అందుకు ఉసామా(రజి) ఆం‌హ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి పవిత్ర సతీమణుల పట్ల ఉన్న అభిమానం, గౌరవం వలన అందుకు అనుగుణముగానే సలహా ఇచ్చిరి. అనగా ఉసామా ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! ఆయిషా మీ భార్య. అల్లాహ్ ప్రమాణముగా ఆమెలో మేము సర్వము మంచి తప్ప ఎలాంటి లోపము చూడలేదు. కాని అలీ బిన్ అబి తాలిబ్ ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ తఆలా మీకు ఏమియును తక్కువ చేయలదు. హజ్రత్ అలీ (రజి) స్వభావం కొంత ఉడుకు స్వభావం. అందుకే వారు ఇలాంటి సలహానిచ్చారు. ఆమె కాక ఇంకా ఎందరో స్త్రీలున్నారు. అనంతరం ఆయిషా గురించి ఆమె సేవకురాలిని అడగండని కూడ హజ్రత్ అలీ అనిరి. కనుక రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బరీరహ్‌ను పలిపించి ఓ బరీరహ్! నీవు అనుమానము కలిగించే ఏదేని విషయము ఆమె (హజ్రత్ ఆయిషా)లో చూచితివా? అని అడిగిరి. అందుకు బరీరహ్ లేదని సమాధానమిచ్చిరి. మిమ్ములను సత్యముతో పంపిన అల్లాహ్ ప్రమాణముగా ఆమే పిన్న వయస్కురాలు, పిండిని బయటపెట్టి నిద్రపోయేవారు, ఈ విషయంలోనే కొంచం నిర్లక్ష్యం వహించేవారు, వారికి ఎంత గాఢంగా నిద్రవచ్చేదనగా ఇంట్లో ఉన్న మేకలు వంటిట్లోకి వచ్చి పిండి తినివెళ్ళిపోయేవి. గాఢమైన నిద్రరావడం అనేది లోపము కాదు, ఇదొక బలహీనత మాత్రమే. ఇంతకు మించి నేను హజ్రత్ ఆయిషాలో ఎలాంటి లోపము చూడలేదని బదులిచ్చెను. ఈ విషయము విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్‌ను

గూర్చి అనుచరులతో పిర్యాదు చేసిరి. ఎందుకనగా అతడే ఈ నిందారోపణను వ్యాపింపజేసెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నన్ను నా భార్య విషయములో బాధకు గురి చేసిన వ్యక్తిని ఎవరు అదుపు చేయగలరు?. నా భార్య గురించి మంచి తప్ప మరే విషయము నాకు తెలియదు. పైగా వారు ఎలాంటి వ్యక్తిపై నిందమోపారనగా ఆ వ్యక్తిలో కూడ నేను మంచిని తప్ప చెడును ఎన్నడు చూడలేదు. అనగా హజ్రత్ ఆయిషా (రజి)ను ఏవ్యక్తిని గూర్చి నిందారోపణ చేశారో వారు ఎప్పుడు వచ్చిన నాతోనే నా ఇంటికి వచ్చేవాడు. సమాధానముగా హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ నిలబడి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! ఈ నింద మోపిన వ్యక్తితో నేను ప్రతీకారము తీర్చుకుంటాను. అతడు ఔస్ తెగకు చెందినను లేక మా సోదరుల తెగ ఖజ్రజ్ తెగకు చెందినను నేను అతని తల నరుకుదును. లేదా మీరు ఆదేశించిన విధముగా మేము నడుచుకొందుము. బదులుగా సాద్ బిన్ ఉబాదహ్ నిలబడి ఇట్లనిరి. నీవు తప్పుగా మాట్లాడినావు. అల్లాహ్ ప్రమాణము! నువ్వు అతణ్ణి హతమార్చకూడదు, నువ్వు హతమార్చలేవు కూడ. ఫలితముగా రెండు తెగల ప్రజలు కోపోద్రిక్తులై పరస్పరం వాదులాడిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని శాంతింపజేయగా వారు కూడ శాంతించిరి.

హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. నేను పగలు మొత్తం ఏడ్చితిని. నా కన్నీరు ఆగకపోయేది, నాకు నిద్ర కూడ రాకపోయేది. నా తల్లిదండ్రులు నా వద్దకు వచ్చిరి. నేను రెండు రాత్రులు, ఒక పగలు ఏడుస్తూనే కూర్చున్నాను, నేను ఏడ్చిన ఏడుపుకు బహుశా నా కాలేయం ఎండిపోయి ఉండవచ్చును, ఇక నేను చనిపోతానేమో అనే అనుమానం కూడ నాకు కల్గినది. వారివురు అనగా నా తల్లిదండ్రులు నా ప్రక్కకు వచ్చి కూర్చొని ఉన్నారు. నేను ఏడుస్తూనే ఉన్నాను. ఇంతలోనే ఒక అన్సారి మహిళ లోపటికి వచ్చుటకు అనుమతి అడిగెను. నేను ఆమేకు అనుమతి నిచ్చితిని. ఆమే లోనికి వచ్చి నాతో పాటు ఏడవడం ప్రారంభించినది. మేము ఇలాగే వుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ ఇంటి లోనికి వచ్చి కూర్చొనిరి. నింద మోపబడినప్పటి నుండి వారు నా వద్ద కూర్చోలేదు. దూరంగా కూర్చొని ఆరోగ్యమును గూర్చి తెల్సుకొని వెళ్ళిపోయేవారు, లేదా సేవకురాలిని అడిగి తెలుసుకొని వెళ్ళిపోయేవారు. కాని ఆ రోజు వచ్చి నా ప్రక్కకు కూర్చొనిరి. అలా ఒక నెల రోజులు నిరీక్షించిరి. కాని నా గురించి వారికి సువార్తవాణి అందలేదు. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. వారు తషహ్హుద్ చదివి ఇట్లనిరి. ఆయిషా! నీ గురించి నాకీ విషయము తెలిసినది. మొదటిసారిగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా (రజి)కు ఈ విషయమును గూర్చి తెల్పిరి. ఒకవేళ నీవు నిర్దోషిరాలైనచో అల్లాహ్ తఆలా తప్పక నిర్దోషిరాలని తెలుపును. లేక నీతో తప్పు జరిగినచో అల్లాహ్ తఆలాతో క్షమాపణ యాచించుము. అతని వద్ద పశ్చత్తాప పడుము. ఎందుకనగా దాసుడు తన పాపమును అంగీకరించుచు పశ్చత్తాప పడినప్పుడు అల్లాహ్ తఆలా అతణ్ణి కరుణించును.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాట ముగిసిన తర్వాత నేను నా తరపున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాధానము చెప్పాలని నా తండ్రితో అనగా వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణము! నేను రసూలుల్లాహ్ కు ఏమి సమాధానమివ్వాలో నాకు తెలియదు. అనంతరం నేను నా తల్లికి చెప్పగా వారు కూడ ఇదే సమాధానమిచ్చిరి. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. నేను పిన్న వయస్కురాలిని. ఆ సమయంలో ఖుర్ఆన్ మజీద్ బోధనలను గూర్చి అవగాహన నాకు సరిగా లేకుండెను. అయినా కూడ నేను ఈ విధముగా సమాధానమిచ్చాను. దేవుని ప్రమాణం! ప్రజలు నా గురించి ఏమని మాట్లాడు కుంటున్నారో ఆ విషయం మీకు తెలుసుననే విషయం నాకు తెలుసు. ఆ మాటలు మీ మనస్సులో నిలిచిపోయాయి. అవి నిజమేనని కూడ మీరు భావించి ఉండవచ్చును. కావున ఒకేవేళ నిశ్చయముగా నేను నిర్దోషిరాలినని అల్లాహ్‌కు తెలుసు కనుక నేను నిర్దోషిరాలినని మీతో చెప్పినచో నేను నిజమే చెప్పినానని మీరు నమ్మరు. ఎందుకనగా ఈ విషయం చాలా బాగా ప్రచారంలోకి వచ్చింది. బహుశా నేను సత్యవంతురాలిని కాకపోవచ్చునని ప్రజలు కూడ గుసగుసలాడు కొనుచున్నారు. కావున నేను నిర్దోషిరాలినని అల్లాహ్‌కు తెలుసు అయినను నేను ఈ విషయమును ఒప్పుకొన్నచో నేను నిజమే చెప్పుచున్నానని, ఎలాంటి తప్పు చేయలేదని మీరు నమ్మేదరా?. నేను చెప్పునదే సత్యమని మీరు విశ్వసించుటకు సిద్ధముగా ఉన్నారా?. అల్లాహ్ ప్రమాణము! నాకు మీకు సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఎదురైన విషయములో యూసుఫ్ తండ్రి సామెత తప్ప మరేమి నాకు తోచడం లేదు. వారిట్లని వుండిరి. సహనము పాటించుటయే మంచిది. అల్లాహ్‌తోనే సహాయము కోరవలెను. హజ్రత్ యాకూబ్ (అ) యూసూఫ్ సోదరులతో మీరు చెప్పుచున్న విషయంలో నిజానిజాలు తెలుసుకొనుటకు అల్లాహ్‌నే సహాయ సహకారములు అందించమని కోరవలెను. ఈ విషయం తెల్పిన అనంతరం నేనొక ప్రక్కకు జరిగి నా పరుపుపై కూర్చొంటిని.

అల్లాహ్ తఆలా నా నిర్దోషిత్వము గురించి తెలుపునని నేను ఆశించుచుంటిని. హజ్రత్ ఆయిషాకు తెలుసు ఆమే నిరపరాధి అని, పైగా అల్లాహ్ తాలా కూడ తన నిర్ధోషిత్వాన్ని బహిర్గతం చేయునని కూడ తెలుసు. కాని పరిస్థితి ఈ స్థాయికి చేరునని ఊహించలేకుండిరి. నా నిర్ధోషిత్వాన్ని నిరూపించుటకు అల్లాహ్ తాలా దైవవాణిని అవతరించ వలసి వచ్చుననే విషయం ఆలోచించుకోలేకుండిరి. నా గురించి ఖుర్ఆన్ మజీద్‌లో ప్రస్తావించడం అనే ఆలోచనను నేను ఎన్నడు ఆలోచించలేదు. పైగా నేను ఈ స్థాయికంటే చిన్నదానిని. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రపోయినప్పుడు అల్లాహ్ తాలా స్వప్నం ద్వారా నా నిర్ధోషిత్వాని తెలుపునని భావించుకొంటిని. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. దేవుని ప్రమాణం! వారు కూర్చున్న చోట నుండి ఇంకా కదలక ముందే, కుటుంబ సభ్యులలో ఎవరు కూడ బయటికి వెళ్ళక ముందే వారిపై సువార్తవాణి అవతరించెను. సువార్త వాణి సమయంలో వారికి కలిగే బాధ వారికి కలుగుచుండెను. ఆ సమయంలో వారికి ఎంతగా చెమటలు వచ్చుననగా నిండు చలి కాలంలో కూడ వారికి చెమటలు ముత్యాల్లాగా మెరిసిపోతు జారుతుండేవి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి సువార్తవాణి స్థితి ముగియగానే వారు చిరు నవ్వు చిందించుచుండిరి. వారు మొదట మాట్లాడడిన మాట, ఆయిషా! అల్లాహ్ నువ్వు నిర్ధోషిరాలని తెలిపినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుము. లేచి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళుమని అప్పుడు నా తల్లి నాతో అనెను. నేనిట్లంటిని. అల్లాహ్ ప్రమాణము! నేను వారి వద్దకు వెళ్ళనే వెళ్లను. అల్లాహ్‌కు తప్ప మరెవరికి కృతజ్ఞతలు తెలుపను. నిందమోపిన వారు మీలోనే ఒక వర్గమని అల్లాహ్ తఆలా సువార్త వాణి అందించెను. అల్లాహ్ తాలా నా నిర్ధోషిత్వాన్ని నిరూపించుటకు ఈ సూక్తిని అవతరింపజేసినప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లనిరి. దేవుని ప్రమాణం! ఆయిషాపై నిందమోపిన మిస్తహ్‌కు ఇకపై నేను ఎలాంటి ఖర్చులు చెల్లించి ఆదుకోనను అని అనిరి. తన సమీప బంధువు అయినందున హజ్రత్ అబూబకర్ (రజి) వారి ఖర్చులను భరించుచుండిరి. కాని అల్లాహ్ తాలా అన్నూర్ అధ్యాయమునకు చెందిన సూక్తిని అవతరింపజేసెను. ఈ సూక్తిని చదివి వినిపించాను. దాని అనువాదంను కూడ చదివి వినిపించాను. దాని అనువాదం ఈ విధముగా గలదు. అనగా మీలో ఘనతగలవారు, ధనికులు తమ బంధువులకు గాని, బీదవారికి గాని అల్లాహ్ మార్గములో ప్రస్థానము చేయువారికి గాని ఏమియును ఇవ్వమని ప్రమాణము చేయరాదు. వారు క్షమించవలెను. చూసిచూడనట్లు వ్యవహరించవలెను. అల్లాహ్ వరములు మీకు ఇవ్వవలెనని మీరు కోరరా? అల్లాహ్ గొప్ప వరప్రదాత, పరమ కారుణ్యమూర్తి. అప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) ఎందుకు కాదు. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. అల్లాహ్ తాలా నా పాపాలను క్షమించాలని, వాటిని కప్పి పుచ్చాలని, నన్ను మన్నించాలని నేను తప్పకుండా కోరుకుంటున్నాను అని తెలిపెను. ఆ తరువాత మిస్తహ్‌కు చెల్లించునట్టి ఖర్చులు చెల్లించడం జరిగినది.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైనబ్ బిన్త్ జహష్‌ను కూడ నా గురించి అడిగి తెలుసుకునేవారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనేవారు. జైనబ్! నీవు చూసిన ప్రకారముగా నీవు

ఏమి చెప్పగలవు?. అందుకు వారు ఇట్లనేవారు. ఓ రసూలుల్లాహ్! నేను నా చెవులను, నా చూపులను కాపాడుకోదలిచాను. నేను ఆయిషాను పవిత్రురాలిగానే చూశాను. పైగా నా కన్నులను, చెవులను పవిత్రముగానే భావించుచున్నాను, ఇకపై కూడ పవిత్రముగానే కాపాడుకొందును. నేను తప్పుడు విషయాలను మాట్లాడను. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. ఈ జైనబ్ (రజి)యే నాతో పోటా పోటీ పడేవారు. అల్లాహ్ తాలా వారి పవిత్ర ఆలోచనల వలన వారిని కాపాడెను కాని వారి సోదరి హమ్నా బిన్త్ జహష్ మాత్రం దాంబికుల వర్గంలో చేరి తననుతాను నాశనం చేసుకున్నది. అనగా నిందారోపణ చేసిన వారితో కలిసిపోయినది. ఫలితముగా వారి వలే నాశనమైపోయినది. (సహీ బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ హదీసుల్ అఫక్ హదీస్ 4141, సంపుటి 8, పుట 325, నజారత్ ఇషాఅత్ రబ్వా).


ఈ సంఘటనను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు బుఖారిలో ఉన్నట్లుగానే సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ప్రస్తావించిరి. అందులో వారు ఎక్కువ వ్రాసిన విషయమిట్లు గలదు. హజ్రత్ ఆయిషా(రజి) ఇట్లు తెల్పిరి. ఆ అనుచరుడు ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పలికినప్పుడు నేను వెంటనే మేల్కొని నా చున్నితో నా ముఖమును దాచుకుంటిని. ఎందుకనగా ముసుగు ధరించు ఆదేశము జారి అయినది. దేవునిపై ప్రమాణం ! అతడు ఇంతకన్న ఎక్కువ మరేమి మాట్లాడలేదు. వారు మరేలాంటి పదాన్ని ఉచ్చరించలేదు, నేను వారి నోటి నుండి ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజీవూన్ కాకుండా మరే పదాన్ని వినలేదు. ఆ తరువాత వారు తమ ఒంటెను తీసుకొని వచ్చి నా వద్ద కూర్చోబెట్టెను. ఆ తరువాత ఒంటె అకస్మాత్తుగా నిలబడకుండా అనుచరుడు ఒంటె రెండు మోకాళ్ళపై కాళ్ళు పెట్టిరి. తద్వారా హజ్రత్ ఆయిషా ఒంటెనెక్కిరి. (సేకరణ సీరత్ ఖాతమున్న బియ్యీన్ రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి). పుట 563)

బుఖారి ఉన్నదేమనగా వారి చేతులపై కాళ్ళు పెట్టి ఒంటెను ఎక్కిరి. ఒంటే అకస్మాత్తుగా నిలబడకుండా అనుచరుడు ఒంటె రెండు మోకాళ్ళపై కాళ్ళు పెట్టిరి. హజ్రత్ ఆయిషా(రజి) తెల్పినట్లు నా విషయంలో దేవుని సువార్తవాణికి చాలా ప్రాముఖ్యత గలదు.

మొత్తానికి ఇదొక ప్రముఖ సంఘటన. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణులపై చాలా పెద్ద నిందారోపణ చేయబడెను. హజ్రత్ ఆయిషా(రజి)కు ఒక ప్రత్యేక స్థానముండేది. ఈ స్థానమునకు గల ముఖ్యకారణం హజ్రత్ ఆయిషా(రజి) గదిలో ఉన్నప్పుడే నాపై అధికముగా సువార్తవాణి అందుతుందని హుజూర్ (స) తెలుపడం. అంతేగాకా సూరాయే నూర్‌లో నిందారోపణ చేయువారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే విషయాన్ని గూర్చి ఎంతో వివరముగా తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని గూర్చి 10 నుండి 11 వరకు సూక్తులు అవతరించాయి. హజ్రత్ ఆయిషా (రజి) ఏ సూక్తినైతే ప్రస్తావించారో ఆ సూక్తిని విశ్లేషిస్తూ హదీసులో ఉన్నదాన్ని ప్రస్తావిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్(రజి)ఇట్లు తెల్పిరి. ముందుగా సూక్తిని పఠించెదను.

ఇన్నల్లజీనా జాఉబిల్ ఇఫికి ఉస్‌బతున్ మిన్‌కుం లా తహసబూహు షర్రల్లకుం బల్‌హువ ఖైరుల్లకుం లికుల్లిమ్రియ్యిన్ మిన్‌హుం మక్తసబ మినల్ ఇస్మి వల్లజి తవల్లా కిబ్‌రహు మిన్‌హుం లహు అజాబున్ అజీం. (అన్నూర్ :12) నిశ్చయముగా వారిలోని ఒక వర్గమువారే అసత్యఆరోపణలు చేశారు. ఈ విషయాన్ని నీ దృష్టిలో చెడుగా భావించకుము, ఒక విధముగా దీని ద్వారా నీకు మేలు కలుగును. ఈ పాపమును ఆపాదించుకున్న వారందరికి చాలా పెద్ద భయంకరమైన శిక్ష విధించబడును. దీని తరువాత మరి కొన్ని సూక్తులు గలవు. మొత్తానికి ఈ సూక్తిని విశ్లేషిస్తూ పూర్తి సంఘటణను ప్రస్తావించడం జరిగింది. మరల వారు ఈ విధముగా వ్రాసారు. మదీనా చేరుకున్న తరువాత అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ మరియు అతని అనుచరులు హజ్రత్ ఆయిషా (రజి) నవూజుబిల్లాహ్ కావాలనే వెనుక ఉన్నట్లు , వారికి మరియు ఒంటెను తీసుకవచ్చిన సఫ్వాన్‌తో అనుబంధం ఉన్నదని ప్రచారం చేశారు. ఈ విషయాన్ని ఎంతగా ప్రచారం చేశారనగా కొందరు అమాయక అనుచరులు కూడ దీనిని సత్యమనే భావించారు. ఇందులో ఒకరు హస్సాన్ బిన్ సాబిత్, మరొకరు మిస్తహ్ బిన్ ఉసాస కాగా మరొక అనుచరురాలు మరియు వరుసకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరదలు అయినటువంటి హమ్న బిన్త్ జహష్‌లు గలరు. హజ్రత్ ఆయిషా (రజి) చిన్న వయస్సులోనే తాను అడవిలో ఒంటరిగా మిగిలిపోయాననే అనే ఆలోచన, ఆందోళన వలన అనారోగ్యమునకు గురి అయినారు. మదీనా చేరుకునే సరికి వారి ఆరోగ్యం క్షీణించసాగింది. ఈ బాధ వలన వారు అనారోగ్యానికి గుర్రైరి. ఒకవైపు దాంబికులు ఇలా కథనాలు ప్రచారం చేయసాగిరి. ఈ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరుకున్నాయి. హజ్రత్ ఆయిషా (రజి) అనారోగ్యముతో ఉన్నందునా హుజూర్ (స) వారితో వాస్తవమును గూర్చి చర్చించలేక పోవుచుండిరి. దాంబికులు ఇలా మాట్లాడుకొంటున్నారు అని కూడ చెప్పలేకపోయారు. మరోవైపు ఈ విషయం చాలా వేగంగా ప్రచారం కాసాగింది. హజ్రత్ ఆయిషా (రజి) మరల ఇలా తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లోకి వచ్చినప్పుడు వారి ముఖము ఆందోళన కరముగా కనిపించేది, నాతో కూడ వారు ఏమి మాట్లాడక పోయేవారు. ఈ విషయం నన్ను ఎంతగానో కలిచి వేసింది. ప్రక్కన ఉన్నవారితో నా ఆరోగ్యంను గూర్చి తెలుసుకునేవారు. నేను ఒకరోజు వారి అనుమతితో మా పుట్టింటికి వెళ్ళిపోయాను. ఆ తరువాత బహిర్భూమి సంఘటన జరిగింది. మహిళ బంధువుతో వారు బహిర్భూమికి వెళ్ళేవారు, అప్పుడు ఆ మహిళ తన కుమారుడైన మిస్తహ్‌ను దూషించెను. హజ్రత్ అయిషా (రజి) అలా ఎందుకు నిందిస్తున్నావు? అలా నిందించకూడదని నచ్చజెప్పిరి. అప్పుడు ఆ మహిళ ఎందుకు నిందించకూడదు అతడు ఈ విధముగా ప్రచారం చేస్తున్నాడని తెల్పిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా తెల్పిరి. మొత్తానికి ఈ విషయాన్ని తెలియజేయుటకు ఆ మహిళ ఏదో ఒక అవకాశంను అన్వేషించుచుండెను. హజ్రత్ ఆయిషా (రజి)పై ఎలాంటి నిందను మోపుచున్నారో వారికి తెలియజేయాలని ప్రయత్నిస్తున్నది. ఎందుకనగా వారికి ఈ విషయం తెలియదు . హజ్రత్ ఆయిషా (రజి) ఈ ప్రచారంను గూర్చి వినగానే చాల బాధపడింది. వెంటనే ఇంటికి వచ్చింది. ముందు తెల్పినట్లుగానే వారికి బలహీనత ఇంకా మిగిలి యున్నందున ఎంతో కొంత కష్టముగా ఇంటికి చేరుకుంది కాని మరల వెంటనే అనారోగ్యమునకు గురైనది.

మొత్తానికి మరల వారు ఈ విషయాన్ని గూర్చి ఈ విధముగా తెల్పినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్(రజి) హజ్రత్ అలీ (రజి) హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి)లను పిలిపించి ఈ విషయంలో ఏమి చేయాలని సలహా కోరిరి. అందుకు హజ్రత్ ఉమర్



(రజి) మరియు హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) ఇది కేవలం దాంబికులు చేసిన కుట్ర, ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదని సలహా ఇచ్చిరి. కాని హజ్రత్ అలి (రజి) మాత్రం ఉడుకుతనం ఉండడం వలన ఏది ఏమైన సరే ఇలా నిందారోపణ చేయబడిన మహిళతో అనుబంధం కొనసాగించవలసిన అవసరం మీకు లేదని తెల్పుచూ ఒక్కసారి వారి సేవకురాలిని కూడ అడిగి చూడండి, ఏదేని విషయం దాగిఉన్నచో ఆమే తెల్పుతుందని అని ఒక సలహా నిచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా (రజి) సేవకురాలైన బరీరను పిలిచి హజ్రత్ ఆయిషా (రజి)లో ఏమైన బలహీనతలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకొనిరి. అందుకు ఆమే హజ్రత్ ఆయిషా పిన్న వయస్కురాలైనందున త్వరగా నిద్రపోయేవారు, వారికి చాలా గాఢమైన నిద్ర వచ్చేది. అంతకు మించి వారిలో మరెలాంటి లోపము లేదని సమాధానమిచ్చిరి. తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వెళ్ళి అనుచరులను ఏకం చేసి వారితో ఇట్లనిరి. నా భార్య విషయంలో నన్ను ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తి నుండి నన్ను కాపాడు వారు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించిరి. అప్పుడు హజ్రత్ సఅద్ బిన్ మఅజ్ ఔస్ తెగకు చెందిన నాయకుడు నిలబడి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! ఒకవేళ ఆ వ్యక్తి మాలో ఒకరైనచో మేము అతనిని హతమార్చుటకు కూడ వెనుకాడము. ఒకవేళ అతడు ఖజ్‌రజ్‌కు చెందినవాడైనను అతడిని కూడ హతమార్చెదము. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి, షైతాన్ ఎల్లప్పుడు విపత్తు సృష్టించుటకు అవకాశం కొరకు వేచి ఉండును. ఈ సమయంలో కూడ షైతాన్ ఆ అవకాశమును వీడిచిపెట్టలేదు. ఈ విషయం పట్ల రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం ఎంత బాధను అనుభవించారో ఖజ్‌రుజ్ వారి మనస్సులో ఆలోచనయే రాలేదు. సఅద్ బిన్ మఅజ్ ఈ ప్రకటణ చేసే సరికి ఇతర తెగల వారికి కోపం వచ్చింది. అందుకే సఅద్ బిన్ ఉబైదహ్ నిలబడి సఅద్ బిన్ మఅజ్‌తో నీవు మా తెగకు చెందిన వ్యక్తిని హతమార్చలేవు, నీకు ఆ శక్తి లేదు అని అనెను. ఈ వాగ్వివాదంలో మరో అనుచరుడు లేచి నిలబడి మేము అతనిని తప్పకుండా హతమార్చేదమని, అతనిని మా నుండి ఎవరు కాపాడేదరో చూస్తామని తెలుపెను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇట్లనిరి. వారి పోటీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా వారి నడుముకున్న ఖడ్గములను బయటికి తీసుకునే వరకు వచ్చింది. పైగా యుద్ధ వాతవరణం కూడ నెలకొన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిరు వర్గాలను చాలా కష్టముగా శాంతిపజేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను బాధించిన వ్యక్తిని మేము తప్పకుండా హతమార్చేదమని ఔస్ తెగవారు హెచ్చరికలు చేస్తుండిరి. నీవు స్వచ్ఛతతో అనడం లేదని ఖజ్‌రుజ్‌వారు వాదించేవారు. అతడు మాలోనే ఉన్నాడని మీకు తెలుసు కావున అందుకే మీరు ఇలా మాట్లాడుచున్నారని వాదించడం మొదలుపెట్టారు. వాస్తవానికి ఈ రెండు తెగలకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల చాలా ప్రేమాభిమానాలు గలవని నిర్ధారణ అయినది. కాని షైతాన్ విపత్తు సృష్టించుటకు ప్రయత్నిస్తున్నది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్(రజి) మరల ఇలా తెల్పిరి.ఆ సమయంలో ఉన్న పరిస్థితులను బట్టి ఎంత క్లిష్టమైన పరిస్థితులు ఎదురయ్యాయో ప్రతి ఒక్కరు చాలా తేలికగా అర్థం చేసుకోగలరు. ఒకవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బాధ కల్గిస్తుండగా మరోవైపు పరస్పరం ఖడ్గాలతో యుద్ధం చేసుకొనుటకు సిద్ధమయ్యారు. అనగా కొన్ని సందర్భాలలో మంచి పనులలో కూడ షైతాన్ ఇలాంటి పరిస్థితులను కల్పిస్తుంది.

మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) హజ్రత్ ఆయిషా (రజి) తెల్పిన విషయాన్నే మరల ఇక్కడ ప్రస్తావించారు. హజ్రత్ ఆయిషా (రజి)ను జరిగిన విషయమును గూర్చి వివరణ అడిగినప్పుడు వారిట్లనిరి. ఒకవేళ నేను ఆ నిందను ఒప్పుకున్నచో అబద్ధమాడినట్లు అగును. ఒకవేళ నేను నిర్దోషినని వాదించుకున్నచో ప్రజలు నమ్మలేరు. అందుకే నేను ఇప్పుడు హజ్రత్ యూసుఫ్(అ) తండ్రి హజ్రత్ యాకూబ్ (అ) ఇచ్చిన సమాధానం వలె నేను సమాధానమిచ్చెదను. ఫసబ్‌ర్ జమీలున్ వల్లాహుల్ ముస్తఆను (యూసుఫ్ 19) అనగా పూర్తిగా సహనం పాటించుటయే నా విషయంలో ఉత్తమం. ఈ విషయంలో కేవలం అల్లాహ్‌తాలాతోనే సహాయంను ఆర్జించవచ్చును. అతడే సహాయం చేయగలడు. హజ్రత్ ఆయిషా (రజి) ఈ విషయాన్ని తెల్పి అక్కడి నుండి లేచి తన మంచంపైకి వెళ్ళిపోయారు. అప్పుడు నేను చదివి వినిపించిన సూక్తి అవతరించింది. అనగా భయంకరమైన అబద్ధమును ఆడినవారు మీలోని ఒక వర్గీయులే. కాని మీరు ఆ నిందను మీ విషయంలో చెడుగా భావించకుము, దానిని కేవలం ప్రయోజనకరముగానే భావించుము. ఎందుకనగా ఈ నింద మోపడం వలన ఇలాంటి వారికి త్వరలోనే శిక్షలు విధించబడును. ఫలితముగా మీకు ఒక వివేకవంతమైన బోధనలు లభించును. వారిలో ప్రతి ఒక్కరు తమ తమ పాపములకు శిక్షను అనుభవించెదరు. ఈ పాపానికి ముఖ్య కారుకుడైన వారికి అత్యంత భయంకరమైన శిక్ష విధించబడును. మొత్తానికి ఈ సువార్తవాణి అవతరించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖములో ఆనందము కనిపించసాగెను. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కృతజ్ఞతలు తెలుపమని మా తల్లిగారు నాతో అనిరని హజ్రత్ ఆయిషా (రజి) తెల్పిరి. కాని నేను మాత్రం అల్లాహ్ తాలాకే కృతజ్ఞతలు తెలుపెదనని సమాధానమిచ్చితిని.

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 269-271)

ఒక ఖుత్బాలో కూడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. హజ్రత్ ఆయిషాపై నింద మోపినందుకు ముగ్గురికి కొరడా దెబ్బలు పడెను. వారిలో ఒకరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానపు ప్రముఖ కవి హస్సాన్ బిన్ సాబిత్, రెండవ అనుచరులు హజ్రత్ అబూబకర్ చిన్నమ్మ కుమారుడు మరియు హజ్రత్ ఆయిషా (రజి) పిన్నాన అయినటువంటి మిస్తహ్ బిన్ ఉసాన, ఇతడు చాలా పేదవాడు. అందుకే హజ్రత్ అబూబకర్ (రజి) ఇంట్లోనే ఉండేవారు. అక్కడే భోజనం చేసేవారు, హజ్రత్ అబూబకర్ (రజి) స్వయంగా వారికి దుస్తువులు కూడ కుట్టించేవారు. మూడవ వ్యక్తి మరొక అనుచరురాలు. ఈ ముగ్గురికి శిక్ష విధించబడెను. (ఖుత్బాతే మహమూద్ సంపుటి 18, 279-280)

సునన్ అబీ దావూద్‌లో కూడ ఈ శిక్ష గురించి చర్చ గలదు. కొందరి దృష్టిలో శిక్ష విధించబడెను. మరి కొందరి దృష్టిలో శిక్ష విధించబడలేదు. కాని అనుచరులను అల్లాహ్ తఆలా క్షమించెను. బద్రి అనుచరులైనందున వీరు గొప్ప స్థానము కలిగివుండిరి. వీరి అంతము మంచిగయ్యెను. వీరి స్థాయిని అల్లాహ్ తఆలా కొనసాగించెను. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచుచుండును గాక! (ఆమీన్).

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్‌మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)

# జుమా ప్రసంగము

మిర్జా అనస్ అహ్మద్ గారు ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మాహుల్లాహ్ తాలా గారి పెద్ద కుమారులు. వీరు మొన్న 81 సం॥ ల వయస్సులో పరమపదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అంతేగాకా వీరు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు గారి పెద్ద మనుమడు, మరియు హజ్రత్ నవాబ్ ముబారక్ భేగం సాహెబా మరియు నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గార్ల కూతురు కొడుకు. ఈ విధముగా వీరు నాకు మామయ్య కుమారుడగును. వీరు తమ ప్రాథమిక అభ్యాసంను ఖాదియాన్‌లో ప్రారంభించినప్పటికి రబ్వాలో పూర్తిచేశారు. ఆ తరువాత పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ పూర్తి చేశారు. కొన్ని రోజులు అక్కడి కాలేజిలోనే సేవలందిస్తూ ఆ తరువాత ఆక్స్‌ఫర్డ్ యునివర్సిటిలో విద్యనభ్యసించారు. ఇక్కడి నుండి కూడ వీరు ఎం.ఏ పూర్తి చేశారు. ఆ తరువాత 1955లో అల్లాహ్ తాలా అనుగ్రహం మెరకు తమ జీవితంను జమాఅత్‌కు అంకితం చేశారు. 1962 నుండి సేవలందించడం ప్రారంభించారు. ఎంతో కృషితో అనేక రకాల శాఖలలో వీరు సేవలందించారు.

వారు ఎంతో సహనం పాటించేవారు. ఏ సమస్య ఎదురైనను వారు సహనమును, ధైర్యమును ప్రదర్శించేవారు. వారు ధైర్యముతో అన్ని సమస్యలను ఎదుర్కొనేవారు. అస్వస్థత వలన వారు ఒక టీ కప్పును పట్టుకోలేకపోయినప్పటికి, పరుపులో కదలేక పోయినప్పటికి తమ పనిని మాత్రం వారు కొనసాగిస్తూనే ఉండేవారు. శాయశక్తులతో తమ బాధ్యతలను నెరవేర్చేవారు. ఏనాడు కూడ ఎలాంటి పిర్యాదు అవకాశంనివ్వలేదు. దైవ ప్రీతియే తమ ప్రీతిగా భావించేవారు. వారిని కలుసుటకు వచ్చు ప్రతి ఒక్కరితో చిరునవ్వుతో, సంతోషంతో కలుసేవారు, వారిలో ఇది ఒక గొప్ప సుగుణం. తాహిర్ హార్ట్ ఇన్స్టిట్యూట్ లో చేరుటకు ఒక రోజు ముందు కూడ వారు నన్ను కలిసిరి. అనారోగ్యం వలన వారి ముఖములో చాలా బాధ ఉన్నప్పటికి చిరునవ్వుతో నాతో ఇలా అన్నారు. బహుశా నేను మృత్యు ఒడిలోకి చేరుకోబోవుచున్నాను, నేను నా దేవున్ని కలుసుకొనుటకు వెళ్ళుచున్నాను. ఈ విషయాన్ని వారు చిరునవ్వు చిందిస్తూ నాతో అన్నారు.

జీవిత సమర్పితమునకు నిజమైన ఉదాహరణ వారు. కార్యాలయంనకు రావడం వదిలివేయలేదు. జమాఅత్ పనులలో, అనువాద కార్యములో చివరి క్షణాల వరకు వారు నిమగ్నమై ఉన్నారు. ఎంతో అద్భుతముగా అనువాదం చేసేవారు, అనుగుణమైన జాతీయ పదాలను ఉపయోగించేవారు. ఎన్నో రోజులను వీరు ఆయా పనులకు ఖర్చు చేసేవారు. వినయ, విధేయతలలో కూడ ఎంతో ఉన్నతమైన స్థానంను కల్గి ఉండేవారు.

అనేక మంది ఖిలాఫత్ పట్ల వారికి గల అభిమానంను గూర్చి తెలిపారు, ఇందులో ఎలాంటి సంశయం లేదు. వారు చెప్పిన దాని కంటే ఎక్కువ అభిమానం వారికి గలదు. వారు తమ ప్రతి పనిలో, ప్రతి నడవడికలో ఈ విషయం ఉట్టిపడేది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహ్ తాలా నన్ను నాజిరే ఆలా, అమీరే మఖామిగా నియమించినప్పుడు ఆ సమయంలో కూడ ఖిలాఫత్ పట్ల గల విధేయత వలన అమీర్ పట్ల పూర్తి విధేయతను ప్రదర్శించారు. ఎంతో గౌరవాన్ని ఇచ్చేవారు. నేను వయస్సులో వారి కన్న 13 నుండి 14 సంవత్సరాలు చిన్నవాడిని. అయినా కూడ వారు నాపట్ల చాలా విధేయతను చూపారు. ఆ తరువాత ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత కూడ వారు నా పట్ల చాలా విధేయతను చూపారు. విధేయతకు ఒక ఆదర్శముగా నిలిచారు.

అల్లాహ్ తాలా వారిని కరుణా, దయా ప్రపూర్ణముగా చూడును గాకా!, అల్లాహ్ తాలా అనుగ్రహం పొందుటకు వారు ఎంచుకున్న విధానంను, వారి కోరికను అల్లాహ్ తాలా స్వీకరించుగాకా!. వారి ప్రియుల సిన్నదిలో వారికి చోటును ప్రసాదించుగాకా!. వారి సంతానానికి కూడ ఖిలాఫత్ పట్ల సంపూర్ణ విధేయత చూపించే భాగ్యం కల్పించుగాకా!.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 21 డిసంబర్ 2018 ( 21 ఫతహ్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు నేను ముందుగా కొందరి అనుచరులను గూర్చి ప్రస్తావించి, ఆ తరువాత మొన్న పరమపదించిన మిర్జా అనస్ అహ్మద్ గారిని గూర్చి తెలుపాలని భావించాను. కాని వీరిని గూర్చి ప్రజలు నాకు వ్రాసిన లేఖలను, అందులోని విషయాలను చూసినప్పుడు నేడు కేవలం వారిని గూర్చియే తెలియపర్చాలని నిశ్చయించుకున్నాను.

మిర్జా అనస్ అహ్మద్ గారు ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మాహుల్లాహ్ తాలా గారి పెద్ద కుమారులు. వీరు మొన్న 81 సం॥ ల వయస్సులో పరమపదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అంతేగాకా వీరు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు గారి పెద్ద మనుమడు, మరియు హజ్రత్ నవాబ్ ముబారక్ భేగం సాహెబా మరియు నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గార్ల కూతురు కొడుకు. ఈ విధముగా వీరు నాకు మామయ్య కుమారుడగును. వీరు తమ ప్రాథమిక అభ్యాసంను ఖాదియాన్‌లో ప్రారంభించినప్పటికి రబ్వాలో పూర్తిచేశారు. ఆ తరువాత పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ పూర్తి చేశారు. కొన్ని రోజులు అక్కడి కాలేజిలోనే సేవలందిస్తూ ఆ తరువాత ఆక్స్‌ఫర్డ్ యునివర్సిటిలో విద్యనభ్యసించారు. ఇక్కడి నుండి కూడ వీరు ఎం.ఏ పూర్తి చేశారు. ఆ తరువాత 1955లో అల్లాహ్ తాలా అనుగ్రహం మెరకు తమ జీవితంను జమాఅత్‌కు అంకితం చేశారు. 1962 నుండి సేవలందించడం ప్రారంభించారు. ఎంతో కృషితో అనేక రకాల శాఖలలో వీరు సేవలందించారు. వీరు ఎంతో ఇష్టముగా, ధైర్యముగా, కష్టపడుతూ పని చేయు స్వభావం గలవారు. హదీస్‌లు, తత్వజ్ఞానం, ఆంగ్లము వంటి వాటిలో ఎంతో ప్రాచుర్యం గలవారు. హదీస్‌ల పట్ల చాలా అభిష్టం ఉండేది. అందుకే వారు హదీస్ విద్యను మౌల్వీ ఖుర్షీద్ అహ్మద్ గారి నుండి నేర్చుకున్నారు. వీరి గృహములో కూడ ఒక గ్రంథాలయము గలదు. ఎంతో విలువైన పుస్తకాలను వారు అందులో భద్రపర్చేవారు. చదువుటను ఎంతగానో ఇష్టపడేవారు. ఏ శాఖకు చెందిన విద్యార్థి ఏదేని విషయమును గూర్చి తెలుసుకొనుటకు వచ్చినచో వారికి చాలా మంచి విషయాలను తెలుపేవారు. హదీస్‌లకు చెందిన మూల గ్రంథాల కూర్పు కూడ వారి వద్ద గలదు. వివిధ పుస్తకాల దుకాణాల నుండి వీరు కొనుగోలు చేశారు.

వీరు 1955లో తమ జీవితంను జమాఅత్‌కు అంకితం చేసినప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు వీరిని గూర్చి ఇలా తెలిపారు. "జమాఅత్ కొరకు జీవితంను అంకితం చేయమని నేను ప్రోత్సహించినప్పుడు నా వద్దకు ముందుగా మూడు దరఖాస్తులు వచ్చాయి. అందులో ఒకరు నా మనుమడు మరియు మిర్జా నాసిర్ అహ్మద్ గారి కుమారుడైన మిర్జా అనస్ అహ్మద్. అల్లాహ్ తాలా అతని సంకల్పమును నెరవేర్చుకొను భాగ్యమును కల్పించుగాకా!," మరల "అనస్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. న్యాయశాస్త్రమును పూర్తి చేసిన తరువాత నేను జీవితంను అంకితం చేయాలనుకున్నాను. కాని ఇకపై మీరు నన్ను ఎక్కడి కోరుకున్నచో అక్కడి పంపగలరు, నేను కూడ అన్ని విధాలుగా సిద్ధముగా ఉన్నాను." (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 36, పుట 194, జుమ ప్రసంగం అక్టోబర్ 14, 1955).

అల్లాహ్ తాలా అనుగ్రహము వలన వీరికి 56 సంవత్సరాల పాటు అనేక రకాల జమాఅత్ కార్యాలయాలలో సేవలందించు భాగ్యము లభించినది. ముందుగా వారు తాలీముల్ ఇస్లాం కాలేజ్‌లో లెక్చరర్‌గా నియమితులైనారు, ఆ తరువాత 1975లో నాయబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ గా నియమితులైనారు. తరువాత కాలంలో ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆపై హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ మరియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మాహుల్లాహ్ గార్లు యూరప్ పర్యటించినప్పుడు వీరికి ప్రైవేట్ సెక్రట్రరిగా వ్యవహారించు భాగ్యము కూడ లభించింది. జామిఅ అహ్మదియ్య పరిపాలన అధికారిగా కూడ బాధ్యతలు చేపట్టారు. కొంత కాలం పాటు వీరు నాజిర్ తాలిమ్‌గా కూడ బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత నాయబ్ నాజిర్ దీవాన్‌గా కూడ బాధ్యతలు చేపట్టు అదృష్టమును పొందారు. ప్రస్తుతం వీరు తహ్రీకే జదీద్‌లో వకీలే ఇషాఅత్ బాధ్యతలు చేపట్టుచుండిరి. అంతకు ముందు వీరు వకీలే తస్నీఫ్‌గా

మరియు 1999లో వకీలే ఇషాఅత్‌గా సేవలందించారు. వయస్సు దృష్టా వీరు 1997లోనే పదవి విరమణ పొందవలసి ఉన్నప్పటికి చివరి క్షణాల వరకు వీరు సేవలందిస్తూ ఉండిరి. ఖుద్దాముల్ అహ్మదియ్య మరియు అన్సారుల్లాహ్ వంటి ఉప శాఖలలో కూడ వీరు అనేక రకాలుగా సేవలందించారు. బరాహీనే అహ్మదియ్య మరియు మహమూద్ కీ ఆమీన్ అను పుస్తకాలను వీరు ఆంగ్లములోకి అనువాదించారు, అవి ఆంగ్లములో ప్రచురించబడ్డాయి. ప్రస్తుతం వారు సుర్మశష్మ ఆర్య, ఇజాలే అవ్‌హాం, దుర్రే సమీన్ వంటి పుస్తకాల ఆంగ్ల అనువాదంను పున:పరిశీలించుచున్నారు. అంతేగాకా నాసిర్ ఫౌండేషన్ తరుపున మన జమాఅత్ ప్రారంభించిన పాఠశాలలకు వీరు చైర్మన్‌గా కూడ ఉండిరి. మజ్లిస్ ఇఫ్తాలో సభ్యులు. నూర్ ఫౌండేషన్‌లో సభ్యులుగా ఉండిరి. హదీస్ పుస్తకాలను అనువదించి, విశ్లేషణ వ్రాసి ప్రచురించుటకు నూర్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయడమైనది. ప్రస్తుతం వీరు ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌ను ఉర్దూలోకి అనువాదించుచుండిరి.

దేశ విభజన తరువాత ఖాదియాన్ నుండి ప్రస్థానం చేసి రబ్వా వెళ్లినప్పుడు వీరి ఒక సంఘటణను గూర్చి హ‌జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు ఇలా తెల్పిరి. ఇది చరిత్రకు సంబంధించిన అంశం. హ‌జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) గారి త్యాగంను తెలియపర్చు అంశం, వీరి విషయం మధ్యలో ప్రస్తావించడం జరిగింది. కావున నేను ఆ విషయమును మీకు వినిపించెదను. హ‌జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా తెల్పిరి. మేము ఖాదియాన్ నుండి రబ్వాకు వచ్చిన తరువాత నేను నా కుటుంబ సభ్యులకు ఇతరులకు లంగర్ ఖాన నుండి ఏ విధముగా భోజనం ఏర్పాటు చేయబడుతుందో అదే విధముగా మీకు కూడ ఏర్పాటు చేయబడుతుందని హితోపదేశం చేశాను. (పరిస్థితులు అనుకూలంగా లేకుండెను, ధాన్యం తక్కువగా ఉండెను) ఆర్థిక సమస్యలున్నందు వలన ప్రతి రోజు ప్రతి ఒక్కరికి ఒక్కొక్క రొట్టె మాత్రమే ఇవ్వాలని సూచించాను. అదే విధముగా నా కుటుంబ సభ్యులకు కూడ ఒక్కొక్క రొట్టె ఇవ్వబడుతుందని సూచించాను. ఒకరోజు నా మనుమడు మిర్జా అనస్ అహ్మద్ ఏడ్చుకుంటూ నా వద్దకు వచ్చెను. నాకు ఒక రొట్టెతో ఆకలి తీరడం లేదని అంటున్నారని తోడు వచ్చిన వారు నాకు తెల్పిరి. అందుకు నేను ఏది ఏమైన అనస్ అహ్మద్‌కు ఒక రొట్టె మాత్రమే ఇవ్వబడును, ఒకవేళ దానితో ఆకలి తీరనిచో నాకు సగం రొట్టెను మాత్రమే ఇచ్చి మిగిలిన సగంను అనస్ అహ్మద్‌కు ఇవ్వగలరని సూచించాను. ఈ విధముగా నేను సగం రొట్టెతో జీవితమును గడుపెదను, అనస్ అహ్మద్ ఒకటిన్నర రొట్టెతో తన ఆకలి తీర్చుకొనును. ఎప్పటి వరకైతే అతిథులందరికి ఒక రొట్టె అనే నిబంధన తొలిగించబడదో అప్పటి వరకు నాకు సగం రొట్టెనే ఇవ్వండి, ఈ నిబంధన తొలిగినప్పుడు కుటుంబ సభ్యులకు కూడ అధికముగా ఏర్పాటు చేయబడును. హ‌జ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇట్లు తెల్పిరి. తరువాత కాలంలో అల్లాహ్ తాలా అనుగ్రహంను కురిపించెను. ఫలితముగా సింద్‌లో గల వ్యవసాయ భూముల నుండి పంటలు బాగా రావడమే గాకుండా ఇతర ఆధాయ మార్గాలు కూడ అందుబాటులోకి వచ్చాయి. (ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 37, పుట 53, జుమ ప్రసంగం ఫిబ్రవరి 3, 1956).

వారి అల్లుడు మిర్జా వహీద్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఒకసారి నేను సమర్‌ఖంద్, బుఖారాకు వెళ్ళుచుంటిని. నీవు అక్కడికి వెళ్ళినచో ఇమామ్ బుఖారి సమాధిని కూడ సందర్శించుము, అక్కడ నా తరుపున దుఆ మరియు సలాంలు తెల్పుము అని మిర్జా అనస్ అహ్మద్ గారు నాకు తెల్పిరి. ఇమాం బుఖారి గారికి ఆం హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలు కొన్ని వందల సంవత్సరాల ముందు ఆం హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనాలను సమాకూర్చి, ప్రోగు చేసి మనకు అందినారు. కావున వారి కొరకు దుఆ మరియు సలాంలు పంపవలసిన బాధ్యత మనపై గలదని కూడ తెల్పిరి.

డాక్టర్ నూరి గారిట్లు వ్రాసిరి: నేను వారిని చాలా కాలం నుండి చూస్తూ వచ్చాను. వారిపట్ల నాకున్న అభిప్రాయమేమనగా, వారికి అప్పగించిన పనిని ఎంతో శ్రద్ధతో పూర్తి చేసేవారు. కృషితో, శ్రమిస్తూ, ఉత్సాహంతో వారు తమకు అప్పగించిన పనిని పూర్తి చేసేవారు. అనారోగ్యముగా, నీరసముగా ఉన్నప్పటికి లాప్ టాప్‌పై హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలను అనువాదించుటను నేను చూశాను. గంటల కొద్ది టైపింగ్ చేస్తూ ఉండేవారు, వారి అనుచరులు ఖుర్‌ఆన్ మజీద్ మరియు హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల ఆధారాలను వారికి తెలుపుటకు వారి వద్ద వేచి ఉండేవారు. వర్తమాన ఖలీఫా నాకు అప్పగించిన పనిని అల్లాహ్ తాలా సహాయ సహకారాలతో పూర్తి చేయాలనేదే నా కోరిక అని వారనేవారు. వారికి జ్ఞాపశక్తి కూడ చాలా అధికముగా ఉండేదని నూరి సాహెబ్ గారు వ్రాసారు. ఆం హ‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అహదీస్‌లకు వారు వీరాభిమాని అని చెప్పుకోవచ్చును. హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల సంఘటనలను వారు ఎంతో ఆసక్తితో ఉత్సాహంతో తెలిపేవారు, వినేవారు వారు కూడ ఆశ్చర్యచకితులయ్యేవారు. సంఘటణలను తెల్పు సమయంలో వారి కన్నుల నుండి కన్నీరు కారేది. మాటలలో ఒక రకమైన దు:ఖము కనిపించేది.

మరల నూరి సాహెబ్ ఇట్లు వ్రాసిరి. వారు ఎంతో సహనం పాటించేవారు. ఏ సమస్య ఎదురైనను వారు సహనమును, ధైర్యమును ప్రదర్శించేవారు. వారు ధైర్యముతో అన్ని సమస్యలను ఎదుర్కొనేవారు. అస్వస్థత వలన వారు ఒక టీ కప్పును పట్టుకోలేకపోయినప్పటికి, పరుపులో కదలేక పోయినప్పటికి తమ పనిని మాత్రం వారు కొనసాగిస్తూనే ఉండేవారు. శాయశక్తులతో తమ బాధ్యతలను నెరవేర్చేవారు. ఏనాడు కూడ ఎలాంటి పిర్యాదు అవకాశంనివ్వలేదు. దైవ ప్రీతియే తమ ప్రీతిగా భావించేవారు. వారిని కలుసుటకు వచ్చు ప్రతి ఒక్కరితో చిరునవ్వుతో, సంతోషంతో కలుసేవారు, వారిలో ఇది ఒక గొప్ప సుగుణం. తాహిర్ హార్ట్ ఇన్‌స్ట్యూట్యూట్ లో చేరుటకు ఒక రోజు ముందు కూడ వారు నన్ను కలిసిరి. అనారోగ్యం వలన వారి ముఖములో చాలా బాధ ఉన్నప్పటికి చిరునవ్వుతో నాతో ఇలా అన్నారు. బహుశా నేను మృత్యు ఒడిలోకి చేరుకోబోవుచున్నాను, నేను నా దేవున్ని కలుసుకొనుటకు వెళ్ళుచున్నాను. ఈ విషయాన్ని వారు చిరునవ్వు చిందిస్తూ నాతో అన్నారు.

వారి కృతజ్ఞతా భావంను గూర్చి మరల నూరి గారిట్లు వ్రాసిరి. కృతజ్ఞత మరియు ఉపకార గుణం వారిలో అధికముగా ఉండేది. నాపై ఉపకారంను చూపుతూ రెండు సందర్భాలలో వారిట్లనిరి. నీవు నాపై ఎంతో మమకారంతో చికిత్స చేశావు. అందుకు నేను కృతజ్ఞతగా ఏమి చెల్లించలేను, నీవు చేసిన ఈ ఉపకారమును మరవలేను అని అన్నారు. ఆపై వారు హ‌జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా డైరిని నాకు బహూకరించారు, అందులో హుజూర్ గారు వారి స్వప్నాలను, ఇతర విషయాలను వ్రాసుకున్నారు. అంతేగాకా హ‌జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ గారి ఒక కోటును కూడ నాకు బహుమానంగా ఇచ్చారు. వైద్య సిబ్బంది పట్ల ఎంతో ఆదరణీయతను చూపారు. వారి గదిలో ఉన్నటువంటి గ్రంథాలయమును నేను కూడ చూశాను. నలువైపుల గల గోడలన్నియు పైకప్పు వరకు పుస్తకాలతో నిండియున్నవి. అందులో సైన్స్, సామాజిక, ఆర్థిక ఇతర అంశాలకు చెందిన ఎన్నో పుస్తకాలు గలవు. వీటన్నింటిని నేను చదివినాను అని మిర్జా అనస్ గారు నాతో అన్నారు.

మీరు దావూద్ అహ్మద్ గారి కుమార్తె నుద్రత్ గారిట్లు వ్రాసిరి. వారి మరణ వార్త విన్నప్పుడు గతంలోని ఎన్నో విషయాలు నామదిలో ఆలోచనల రూపంలో కదిలాడాయి. హ‌జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ జ్ఞాపకాలు కూడ గుర్తుకొచ్చాయి. నా కుమార్తె వివాహానికి ఏర్పాట్లను పరిశీలించుటకు నేను టెంట్‌లోకి ప్రవేశించగా అక్కడ సోదరుడైన మిర్జా అనస్ గారు ముందు వరసలో కూర్చుని ఏడుస్తూ ఉండడం కనిపిచింది. ఇంత తొందరగా వారు ఎందుకొచ్చారు అని నేను ఆశ్చర్యపోయాను. వారు నన్ను చూసి ఈ రోజు మీ తండ్రి గారు మిర్ దావూద్ అహ్మద్ గారు నాకు చాలా గుర్తుకొచ్చారు. అందుకే నేను ఇక్కడికి వచ్చి మీ కొరకు దుఆ చేయుచున్నాను అని నాతో అనిరి.

వారి అక్కయ్య కుమారుడు ఆమిర్ ఇట్లనిరి: ఆనందములో, దు:ఖములో ప్రేమించు ఒక తండ్రి వలే ఎప్పుడు వెన్నంటి ఉండేవారు, ప్రతి కుటుంబములో ఒడుదొడుకులు ఉంటాయి, కాని వాటిని వారు ఏమి జరుగనట్లే క్షమించేవారు. మంచి మాట చెప్పినందుకు ఎదుటి వ్యక్తి బాధపడ్డాడని భావించినప్పుడు స్యముగా క్షమాపణలు కోరేవారు.

మునీరొద్దిన్ శంష్ ఎడిష్నల్ వకీల్తుస్నీఫ్ ఇట్లనిరి. వారితో నేను అనేక సార్లు కూర్చుకోవడం జరిగింది. ప్రతిసారి వారిని సానుభూతి పరుడిగా, ఆదరించువారిగా చూశాను. నా కన్న వయస్సులో పెద్దవారైనను ఏనాడు కూడ


## ప్రవచనములు హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

వారు తాను పెద్దవారిని అనిగాని, విజ్ఞానవంతుడిని అనిగాని బహిర్గతం కానివ్వలేదు. మియాఁ సాహెబ్ గారితో కలసి రచనల పరంపర కొనసాగించినప్పటి నుండి నేను ఎల్లప్పుడు వారిని సహాయకారిగా, సూచకునిగా, ఉపకారిగానే చూశాను. వారికి ఎప్పుడు ఏ పని అప్పగించిన కూడ వారు ఎంతో శ్రద్ధతో, ఆసక్తితో ఆ పనిని పూర్తి చేసేవారు. ఆపై ఇంకా ఏమైన పని ఉన్నచో ఇవ్వండి ఈ అనారోగ్య కాలంలో ఎంత సాధ్యమైతే అంత పని చేయవచ్చునని పదే పదే అనేవారు. ఖిలాపత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలు ఉండేవి. ఏ పని విషయములో వారితో మాట్లాడిన కూడ వారు ఖలీఫాకు నా సలాంలు తెలపగలరని అనేవారు. నాకు సలాంలు పంపించేవారు, నా పని వల్ల ఖలీఫాగారు ఏమైన కోపాగించున్నారా? అని ప్రశ్రించేవారు. ఖలీఫా గారు కోపగించుకోకుండా ఉండాలని ప్రయత్నించేవారు. అనారోగ్యముగా ఉన్నప్పటికి వారికి అప్పగించిన పనిని త్వరత్వరగా పూర్తి చేయుటకు ప్రయత్నించేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను ఆంగ్లములో అనువాదించు విషయంలో వీరు ఏనలేని సేవలనందించారు. బరాహీనే అహ్మదియ్య లోని కొన్ని భాగాలను వీరు ఎంతో శ్రేష్టముగా అనువాదించు భాగ్యంను పొందారు. అనువాదం విషయంలో తుది నిర్ణయం తీసుకొనునప్పుడు వారి సూచనలను బృంద సభ్యులు పరిగణలోకి తీసుకునేవారు. ఎప్పడైన వారికి ఏదేని సూచన చేసినప్పుడు, నా నుండి ఆదేశాలు జారి అయినప్పుడు, తస్నీఫ్ భాగం నుండి వారికి ఆదేశాలు అందినప్పుడు ఖచ్చితమైన ఆధారాలను పంపేవారు. మొత్తానికి వారొక విజ్ఞానవేత్త, వారికి చాలా పరిజ్ఞానం గలదు. అట్టి పరిజ్ఞానంను జమాఅత్ నేడు కోల్పోయింది. అల్లాహ్ తాలా ఇలాంటి విజ్ఞానవేత్తలను అసంఖ్యాకముగా తయారు చేయు గాకా!

వారిలో గల ఒక ప్రత్యేకతను గూర్చి అనేకులు వ్రాసారు, ముబల్లిఘ్‌లు వ్రాసారు, శంష్ గారుకూడ వ్రాసారు. ముబల్లిఘ్‌లను చాలా గౌరవించేవారు. ఇది వారిలో గల ఒక విశిష్టత, విజ్ఞాన పరంగా అందరికి సహాయం చేసేవారు.

హాఫిజ్ ముజఫ్ఫర్ అహ్మద్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ రాబ్వా గారిట్లు వ్రాసిరి: మియాఁ సాహెబ్ గారు అనేక సద్గుణాలను కల్గి ఉండేవారు. దైవధ్యానం, దైవాభిమానం, ఖుర్‌ఆన్‌పై ప్రేమ, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానం, ఉదారత, ఆతిథ్యం, దయాదాక్షణ్యాలు వారిలో కొట్టొంచినట్లు కనిపించేవి. అల్లాహ్ హక్కులతో పాటు అతని ప్రాణుల హక్కులను కూడ నెరవేర్చుటకు ప్రయత్నించేవారు. ఆనాథలు, పేదవారి పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండేది. ఆపాదలో చిక్కుకున్నవారిని ఖాళి చేతులతో పంపేవారు కాదు, అప్పు చేసైన వారికి సహకరించేవారు. ఎంతో గొప్ప విజ్ఞానవేత్త, విజ్ఞానంను సాధించుటలో ఒక ప్రత్యేక శ్రద్ధను చూపేవారు. హాపిజ్ గారు మరల ఇలా తెల్పిరి. మియాఁ సాహెబ్ గారు నాతో స్వయముగా ఇలా అన్నారు. నేను పదవ తరగతి పరీక్షల తరువాత వచ్చిన సెలవులలో హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను పూర్తిగా ఒకసారి చదివాను. ఈ విషయాన్ని వారు నాతో కూడ స్వయముగా అన్నారు, నేను 15, 16 సంవత్సరాల మధ్య వయస్సులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను ఒకసారి పూర్తిగా చదివాను అని మరొక సందర్భములో ఒక లేఖలో కూడ వ్రాసి పంపినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన ప్రేమను కల్గి ఉండేవారు. అందుకే వారికి హదీస్‌ల పట్ల చాలా ఆసక్తి, ప్రేమా, ఇష్టం ఉండేది. అందువలనే వారు స్వయముగా అరబి భాషను నేర్చుకొనుటకు ప్రత్యేక శ్రద్ధను, ఆసక్తిని చూపి అందులో ప్రావీణ్యతను సాధించారు. హదీస్‌లనే గాకుండా వాటి అరబి విశ్లేషణలను కూడ వారు చదువేవారు. 10వ తరగతి తరువాత వారు బుఖారి గ్రంథమును హకీం ఖుర్షీద్ అహ్మద్ గారితో నేర్చుకున్నారు. ఆ తరువాత కాలంలో కూడ వారు కాలేజిలో లెక్చరర్‌గా బాధ్యతలు నిర్వహించునప్పుడు వారి కారు హకీం ఖుర్షీద్ అహ్మద్ గారి ఇంటి ముందు నిలబడడంను నేను చూశాను. వారి వద్ద హదీస్ నేర్చుకున్న తరువాత తమ పని కోసం వీరు వెళ్ళేవారు. ఆ తరువాత స్వీయకృషితో సీయ సిత్తా (ఆరు హదీస్ గ్రంథాల కలయిక)తో పాటు ఇతర హదీస్ గ్రంథాలను ఆధ్యాయణం చేశారు. చివరి క్షణాల వరకు ఒక విద్యార్తివలే జీవితం గడిపారు. హదీస్ గ్రంథాల ఒక అమూల్యమైన సమ్మేళనాలను వారు తమ గ్రంథాలయములో సమకూర్చుకున్నారు. ఎన్నో విలువైన అమూల్యమైన హదీస్ గ్రంథాలు వారి గ్రంథాలయంలో లబించును. ఈ విధముగా వారి గ్రంథాలయం ఎంతో విలువైనదిగా చెప్పుకోవచ్చును. వారి హదీస్‌లను ఎంతగా ఇష్టపడేవారనగా వారి వద్ద హదీస్‌లను కూర్పు చేసిన ఎంతో మంది పుస్తకాలు కూడ వారి వద్ద లబించును. ఎంతో నీగూఢమైన పరిజ్ఞానం వారిక గలదు. ఇతర అంశాలను గూర్చి ఎప్పుడు చర్చించిన విజ్ఞాన పూరిత విషయాలను గూర్చి వారు చర్చించేవారు.

సిహా సిత్తా అనువాద విషయంలో నేను ఇక్కడ ఒక బోర్డును ఏర్పాటు చేశాను. దాని పేరు నూర్ ఫౌండేషన్. హదీస్‌లను ఉర్దూ భాషలోకి అనువాదించడం, గతంలో అనువదించబడిన హదీస్‌లకు విశ్లేషణలు వ్రాయడం ఈ బోర్డు ముఖ్య కర్తవ్యం. ఈ బోర్డులో మియాఁ సాహెబ్ గారు కూడ సభ్యులు. మియాఁ సాహెబ్ తమ కార్యాలయ బాధ్యతలు ఉన్నప్పటికి అన్నిటి కంటే కష్టతర మైనటువంటి మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ హదీస్ గ్రంథమును తాము అనువాదం చేస్తానని బాధ్యత తీసుకొనిరి. ఇతర పనులు, అనారోగ్యముగా ఉన్నప్పటికి వారు ఆ పనిని పూర్తి చేయుటలోనే నిమగ్నమైనారు. వందల హదీస్‌లు గల ఒక భాగంను కూడ వారు అనువాదించారు. వారి ఈ సేవలు చిరస్మరనీయం.

మరల హాఫిజ్ గారిట్లు వ్రాసారు: వారికి హదీస్‌ల పట్ల గల అభిష్టం రమజాన్ మాసంలో వారు ఇచ్చునటి దరసుల్ హదీస్‌లో కొట్టొంచినట్లు కనిపించేది. ఎంతో తయారితో, కృషితో వారు హదీస్ దరసులను ఇచ్చేవారు. సాధారణముగా వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవినశైలిపైనే దరస్‌లను ఇచ్చేవారు. ఆ దరస్‌లలో ఎన్నో విలువైన, అప్పటి వరకు అందుబాటులో లేని ఎన్నో విషయాలను వారు ప్రస్తావించేవారు. వారి ప్రసంగాలలో ఒక ప్రత్యేక భావోద్వేగత కనిపించేది. వారి దరస్‌లను మేము క్రమం తప్పకుండా రమజాన్ మాసంలో వింటుండేవారం. ఎంతో ఆకర్షనీయముగా వారు దరస్‌లను ఇచ్చేవారు. ఎంతో అభిమానంతో, మనస్ఫూర్తిగా హదీస్‌లను వినిపించేవారు, వినేవారు విన్నంత సేపు మొదటి శతాబ్ధంలో ఉన్నట్లుగా భావించేవారు.

జల్సా సాలానలో కూడ వీరికి ఎన్నో సంవత్సరాల వరకు ఉపన్యసించే భాగ్యం లభించింది. షమీమ్ పర్వేజ్ సాహెబ్ నాయబ్ వకీల్ వఖ్ఫే నౌ ఇట్లు వ్రాసిరి. ఖిలాఫత్ పట్ల వారికి గల అమితమైన అభిమానపు దృశ్యం ఒకటి నామనస్సులో నాటుకపోయింది. అది ఇలా గలదు. ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మాహుల్లాహ్ ఎన్నిక జరిగినప్పుడు నేను జంగ్ జిల్లా ఖాయిద్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. నాకు మస్జిద్ ముబారక్ మెహ్‌రాబ్ వెనుక భాగంలో సెక్యూరిటిగా డ్యూటి వేయడం జరిగింది. ఎప్పుడైతే మస్జిద్ నుండి హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్‌గా ఎన్నికయ్యారని ప్రకటణ వెలువడిందో ఆ సమయంలో మిర్జా అనస్ అహ్మద్ గారు మండుటెండలో తాపంతో నిండియున్న ఇటుకలపై కృతజ్ఞతభరిత సజ్దాలో పడిపోయారు.

డాక్టర్ ఇఫ్తికార్ సాహెబ్ లండన్ నుండి ఇలా వ్రాస్తున్నారు. జీవిత సమర్పితమునకు నిజమైన ఉదాహరణ వారు. కార్యాలయంనకు రావడం వదిలివేయలేదు. జమాఅత్ పనులలో, అనువాద కార్యములో చివరి క్షణాల వరకు వారు నిమగ్నమై ఉన్నారు. ఎంతో అద్బుతముగా అనువాదం చేసేవారు, అనుగుణమైన జాతీయ పదాలను ఉపయోగించేవారు. ఎన్నో రోజులను వీరు ఆయా పనులకు ఖర్చు చేసేవారు. వినయ, విధేయతలలో కూడ ఎంతో ఉన్నతమైన స్థానంను కల్గి ఉండేవారు.

లండన్‌లో గల రష్యన్ డెస్క్ ఇంచార్జ్ ఖాలిద్ గారిట్లు వ్రాసారు. మియా సాహెబ్ వ్యక్తిత్వంను గూర్చి నేను ఎప్పుడు ఊహించుకున్నా వారిని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హదీస్ ఉత్‌లుబుల్ ఇల్మా మినల్ మహ్ది ఇలల్ లహదికి అనుకూలంగా ఉండేది. మియాఁ సాహెబ్ గారికి వివిధ భాషలను నేర్చుకోవాలనే కుతూహలం ఉండేది. ఏదేని క్రొత్త విషయాన్ని తెలుసుకోవడంలోగాని, మరేదైన నూతన విధానంను రూపకల్పన చేయు విషయంలో ఏనాడు అవకాశంను కోల్పోయేవారు కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌లు మరియు హదీస్ పరిజ్ఞానంను నేర్చుకోవడం వారి ప్రత్యేకత. వారికి అనేక భాషల పట్టు కూడ గలదు. వివిధ భాషలను ఎంతో ఆసక్తితో నేర్చుకునేవారు. ఆతిథ్యం కూడ వారి ఒక ప్రత్యే విశిష్టత, 2005 నాటి ఒక సంఘటణ గలదు. రష్య సదర్ జమాఅత్ మరియు మాస్కొ ముఅల్లిమ్ సిల్‌సిలా అయినటు వంటి రుస్తం హమాద్ వలి రష్యన్ ఖుర్‌ఆన్ అనువాదం విషయంలో రబ్వా వచ్చినప్పుడు వారితో కలసి పని చేయు భాగ్యం కూడ నాకు లభించింది. గెస్ట్ హౌజ్ తహ్‌రీకే జదీద్‌లో వారు ఆ రోజులలో బస చేసిరి. రుస్తం గారు చెప్పిన వంటకాలు ఒక సందర్భములో ఏర్పాటు చేయలేక

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

**మస్రూర్ హోటల్**
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

పోయారు లేదా అయిపోయి ఉండవచ్చును. ఈ విషయం మియాఁ సాహెబ్ మిర్జా అనస్ గారికి తెలిసింది. వెంటనే వారు నన్ను పిలిపించి, రుస్తం గారు మన ముఖ్య అతిథులు, వారి ప్రతి అవసరాన్ని సమకూర్చడం మన ప్రథమ కర్తవ్యం. వారికి కావలసిన వంటకాలను వెంటనే తీసుకవచ్చి అందించగలరని తమ జేబులో నుండి డబ్బుతీసి ఇచ్చిరి. ఇకపై కూడ వారికి ఎలాంటి అవసరం ఉన్నను వెంటనే నాకు తెలియపర్చాలని నాకు సూచించిరి. అప్పుడు నేను వారికి కావలసిన అవసరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇతర అవసరాలకు కూడ తగిన సౌకర్యం చేయడమైనదని తెల్పినాను. అయినా కూడ వారు పదే పదే వారి అవసరాలను గూర్చి అడిగి తెలుసుకునేవారు.

ముహమ్మద్ సాలిక్ సాహెబ్ గారు బర్మా ముబల్లిఘ్‌గా బాధ్యతలు చేపట్టుచున్నారు. వారిట్లు తెల్పిరి. శ్రీలంకకు చెందిన ఒక విద్యార్థి నడవడిక నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. మునీర్ అహ్మద్ అనే ఒక విద్యార్థి జామిఅ అహ్మదియ్యలో చదువుటకు వచ్చాడు. ప్రస్తుతం వీరు ఇప్పుడు శ్రీలంకలో ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు. జామిఅలో చదువుచున్నప్పుడు ఒకసారి వీరు అనారోగ్యమునకు గురైనారు. వారి అనారోగ్య తీవ్రత వలన మియాఁ సాహెబ్ ప్రతిరోజు హాస్టల్‌కు వచ్చి రాత్రి వేళలో, ఉదయపు వేళలో వారి ఆరోగ్య పరిస్థితిని తమ బంధువులను గూర్చి అడిగితెలుసుకున్నట్లుగా అడిగి తెలుసుకునేవారు. ఆ సమయంలో మిర్జా అనస్ అహ్మద్ గారు జామిఅకు హెడ్ మినిస్టర్‌గా వ్యవహరించుచుండిరి.

శంషాద్ సాహెబ్ అమెరికాకు చెందిన ముబల్లిఘ్‌గారిట్లు వ్రాసిరి. ముబల్లిఘ్‌ల మీటింగ్‌లో మిర్జా అనస్ గారు వారిలో ప్రచారం చేయు ఉద్వేగంను నింపుటకు ప్రయత్నించేవారు. పుస్తకపఠనం చాలా చేసేవారు. ముబల్లిఘ్‌లను కూడ పుస్తకపఠనం చేయాలని పదే పదే సూచించేవారు. కార్యాలయాలలో కూడ చాలా పుస్తకాలను వారు బద్ర పర్చుకునేవారు. బుఖారి షరీఫ్‌ను పదే పదే పఠించేవారు. వారిని కలుసుకొనుటకు వచ్చే ముబల్లిఘ్‌లతో విజ్ఞాన విషయాలను గూర్చి చర్చించేవారు.

ఘానా ముబల్లిఘ్ షాహిద్ మహమూద్ గారిట్లు తెల్పిరి. మియాఁ సాహెబ్‌తో కలసి సుమారు 12 సంవత్సరాల వరకు నేను వకీలుల్ ఇషాఅత్‌లో తహరీకే జదీద్ ఆంగ్ల మాస పత్రికలో పని చేయు భాగ్య లభించింది. మియాఁ సాహెబ్ గారి నుండి చాలా విషయాలు నేర్చుకునే అవకాశం లభించింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్ల అభిమానం, ఖిలాఫత్ పట్ల అభిమానం, విధేయత వారిలో చాలా నిండియున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరు వినగానే వారి కన్నుల్లో కన్నీరు గార్చేవారు. రచనల అనువాదం, ప్రత్యేకించి బరాహీనే అహ్మదియ్య , సుర్మచష్మ ఆర్యా, మహమూద్‌కీ ఆమీన్‌లను అనువాదించే సమయంలో వారు నన్ను కూడ కార్యాలయానికి పిలిపించుకునేవారు, కొన్ని సందర్భాలలో తమ ఇంటికి కూడ పిలిపించుకునేవారు. సెలవురోజు, కార్యాలయము బంద్‌అనే తేడా లేకుండా పని చేసేవారు. అనేక రోజులలో సాయంత్రం వరకు పని చేసేవారు. అయినా కూడ వారు నాపట్ల అతిథి మర్యాదలు చేసేవారు. జొహర్ నమాజ్ కొరకు ఇమామత్ బాధ్యతలు నాకు అప్పగించారు. కార్యాలయములోనే నమాజ్‌లు సల్పేవారు. వారు ఎంతో మాధుర్యముతో నమాజ్ సల్పేవారు, సున్నత్, నవాఫిల్ వంటి నమాజ్‌లు చూడముచ్చటగా ఉండేవి. కార్యాలయములో పని చేసేవారితో కరుణాప్రపూర్ణముగా వ్యవహరించేవారు. ఒకరోజు నేను అనారోగ్యముగా ఉన్నాకూడ కార్యాలయమునకు వెళ్ళాను, ఆరు రోజుల సెలవు ఇచ్చి విశ్రాంతి తీసుకొమ్మని ఇంటికి పంపారు. కాని వారు మాత్రం అనారోగ్యముగా ఉన్నప్పటికి కార్యాలయానికి వచ్చేవారు, ఇంట్లో కూడ పనిచేసేవారు.

అయ్యాజ్ మహమూద్ ఖాన్ మురబ్బి వకాలత్ తస్నీఫ్ యు.కే ఇట్లు తెల్పిరి. పని చేయు విధానంను గూర్చి నేను వారి నుండి చాలా విషయాలను నేర్చుకున్నాను. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను ఎంతో ఇష్టంతో అనువాదించేవారు. అనువాదం చేస్తున్న సమయంలో వారికి ఎదురైన సమస్యలను, ఇబ్బందులను గూర్చి వారు మాకు కూడ చెప్పేవారు. వాటిని దూరం చేయుటలో వారికి గల అనుభవంను కూడ వారు పంచుకునేవారు. అనువాదంను గూర్చి వారొక విషయమును మాకు ఈ విధముగా తెలియజేసారు, అనువాదం చేయునప్పుడు కేవలం పదాల అనువాదం, లేదా నిఘంటువు ఆధారిత పదాలను ప్రయోగించినచో సరిపోదు. ఆ సమయంలో ఆపదం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వైభవమును పెంచునట్లు ఉన్నదా? లేదా తగ్గించునట్లు ఉన్నదా? అని కూడ సరి చూసుకోవాలి. ఒకవేళ పదానికి సరైన అర్థం లభించనిచో చివరికి దాని భావాన్ని వ్యక్తపర్చు పదమైనా ఉండాలి. అనువాదం పట్ల వారికి ఎంతటి అభిష్టత అనగా అనారోగ్య సమయంలో కూడ వారు అనువాదం చేస్తూండేవారు. అనారోగ్య సమయంలో వారు నాతో ఎన్నో సార్లు నేను అనారోగ్యముతో ఉండడం వలన అనువాదం చేయు వేగం చాలా తగ్గినదని, ఎన్ని పుటాలు చేయాలని ప్రయత్నిస్తానో అన్ని పుటాలు చేయలేక పోవుచున్నానని, త్వరగా అలసి పోతున్నానని, అయినా కూడ వారు ఆరు నుండి ఏడు గంటల వరకు పని చేయుచున్నానని చెప్పుకొచ్చేవారు. వాస్తవానికి నేను వారిని 12 నుండి 15 గంటల వరకు పని చేస్తుండడాన్ని చూశాను.

మరల అయాజ్ గారిట్లు తెల్పిరి. మేము రబ్వాకు వెళ్ళినప్పుడు మియా సాహెబ్ మాకు కొన్ని క్లాస్‌లను నేర్పించిరి. అప్పుడు కూడ మరియు నేడు కూడ మీ యువకులు లెట్రిచర్స్‌ను చాలా అధికముగా చదువవలెను. అన్ని రకాల పుస్తకాలను చదువుటను అలవర్చుకోవాలి. కేవలం ధార్మిక గ్రంథాలనే కాకుండా ఇతర తాత్విక, సామాజిక పుస్తకాలతో పాటు నవలలను కూడ చదువుటను అలవర్చుకోవాలి. వాటి ద్వారా భాషతో పాటు పరిజ్ఞానం కూడ పెరుగును. నీవు అనువాదం చేస్తుంటావు కావున ప్రత్యేకించి నీవు తప్పకుండా ఈ అలవాట్లను అలవర్చుకోవాలని నాకు వారు చాలా సార్లు సూచించారు. మీ దృష్టిలో ఈ పదానికి ఏ అర్థం ఉండాలి అని ఒకసారి నేను వారిని ఒక కఠిన పదానికి ఆంగ్ల అర్థంను అడిగినాను. మియాఁ సాహెబ్ కొద్ది సేపు ఆలోచనలో పడ్డారు. ఆతరువాత రెండు మూడు అర్థాలు కూడ చెప్పారు, ఆ తరువాత నేను మియాఁ సాహెబ్‌తో ఒకచోట హజ్రత్ చౌద్రి జఫరుల్లాహ్ ఖాన్ గారు ఈ పదాన్ని ఈ విధముగా అనువాదించారని తెలిపాను. అందుకు వారు సంతోషమును వ్యక్త పర్చుతూ ఇదే సరైన పదం అని తెల్పిరి. హజ్రత్ చౌద్రి జఫరుల్లాహ్ గారిని మర్యాద పూర్వకముగా సంబోధిస్తూ వారు చాలా మంచి అనువాదకులు, ఈ పదమునే అక్కడే ఉపయోగించుమని నాకు సూచించిరి. మరల అయాజ్ గారిట్లు తెల్పిరి. మియాఁ సాహెబ్ తన విజ్ఞానమును, వివేకమును, విద్యను ఖలీఫతుల్ మసీహ్ ముందు ప్రాముఖ్యతలేనిదిగా భావించేవారు. ముందుగా వారు ఏదేని నిర్ణయమును తీసుకున్నచో వారికి ఈ విషయములో ఖలీఫతుల్ మసీహ్ ఈ విధముగా సెలవిచ్చారని తెల్పినచో వెంటనే వారు ఆ విధముగానే నడుచుకుందామని సమాధానమిచ్చేవారు. నా ఆలోచన కన్న ఖలీఫతుల్ మసీహ్ ఆదేశమే ఉత్తమమైనదని తెలుపేవారు. ఖలీఫతుల్ మసీహ్ ముందు మన ఆలోచనలన్ని వృధాయేనని వారు ఈ విధముగా నాకు పాఠంను నేర్పేవారు. ఖలీఫతుల్ మసీహ్ సూచనలే సరైనవి, కావున మనము వాటినే ఆచరించుటకు ప్రయత్నించవలెనని తెలుపేవారు.

రష్యన్ డెస్క్‌కు చెందిన మరొక సేవకులు షేక్ నజీర్ సాహెబ్ గారిట్లు తెల్పిరి. 16 సం॥ల పాటు నేను మియాఁ సాహెబ్‌తో కలసి వకాలతే ఇషాఅత్‌లో పని చేశాను. వారి నుండి నేను చాలా విషయాలు నేర్చుకొన్నాను. వారు ఎల్లప్పుడు ఆప్యాయతను పంచే మిత్రులుగా ఉండేవారు. వారు ఎన్నడు నన్ను ఒక సేవకునిగా చూడలేదు. నాకు తల్లిదండ్రులు లేరని నేను బాధపడిన రోజు వారు నన్ను వారి స్థానంలో భావించుకొమ్మని ధైర్యాన్ని నింపేవారు. అందరితో ఆప్యాయతగా ఉండేవారు. నేను ఏ రోజైన ఏమైన తప్పిదము చేసినచో వారు నన్ను మందలించేవారు, మరుసటి రోజు నీవు నన్ను క్షమించావా? అని అడిగేవారు. అందుకు మియాఁ సాహెబ్ మేము ఎన్నడు బాధపడే విధముగా మీరు మందలించ లేదని సమాధానమిచ్చేవారము. వారికి కోపం వచ్చినచో ఎవరితో మాట్లాడేవారు కాదు, మౌనంగా ఉండేవారు. ఏదేని పని వచ్చినప్పుడు కోపాన్ని ప్రక్కన పెట్టి ఫోన్ చేసేవారు. ఖలీఫతుల్ మసీహ్ నుండి ఏదేని బాధ్యత అప్పగించబడినచో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి కార్యచరణ రూపొందించేవారు. అన్నిటికన్న కష్టతరమైన బాధ్యతను వారు తీసుకునేవారు. ఒకవేళ అనారోగ్యముతో ఇంటి వద్దే ఉన్నప్పటికి ఆ పనిని పూర్తి చేసేవారు. కార్యాలయము రావడానికి ఇబ్బంది కల్గినచో ఆఫీస్ ఉద్యోగులను ఇంటికి పిలిపించేవారు. అక్కడే కార్యాలయ పనులను పూర్తి చేసేవారు. విశ్రాంతి తీసుకోవాలి, సెలవు తీసుకోవాలని ఏనాడు చూచేవారు కాదు. పరుపుపై పడుకొనియే అనువాదం చేసేవారు. ఎన్నో సార్లు నా సైకిల్‌పై కార్యాలయానికి వచ్చేవారు.

జాహిద్ మహమూద్ మజీద్ గారిట్లు వ్రాసిరి. వీరు ఇషాఅత్ కార్యాలయంలో పనిచేసేవారు. వీరిట్లనిరి. "హజ్రత్ మియాఁ సాహెబ్ గారితో కలిసి పని చేయు భాగ్యం నాకు లభించింది. ఖిలాఫత్‌ను పట్ల ఎంతో అభిమానంను గలవారు. ఖలీఫా గారికి ఫ్యాక్స్ చేయునప్పుడు వారు ఉద్వేగంనకు గురయ్యేవారు." ఒకవేళ నేను వారికి ఏదేని పని అప్పగించినచో దానిని నెరవేర్చుటకు చాలా తొందరపడేవారు. ఒకవేళ అనారోగ్యమునకు గురైనచో చాలా ఆందోళన చెందేవారు. మహమూద్ మజీద్ గారు కూడ ఈ విషయాన్నే వ్రాసారు. " నా మూత్ర పిండాలలో రాళ్ళు రావడం వలన నేను ఫజలే ఉమర్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నాను. నా తండ్రి నాతో ఇట్లనిరి, నేను ఆపరేషన్ థియేటర్‌కు వెళ్ళిన క్షణం నుండి ఆపరేషన్ పూర్తి అయ్యేవారు హజ్రత్ మియాఁ సాహెబ్ ఆసుపత్రి బయట పచార్లు చేస్తూ దుఆలు చేస్తూ ఉన్నారు."

ఇషాఅత్‌లో పని చేయుచున్న ముహమ్మద్ ఉద్దోన్ భట్టి ఇట్లు వ్రాసిరి. 1995 నుండి వారి చివరి క్షణాల వరకు నేను వారితో పని చేయు భాగ్యమును పొందాను. మియాఁ సాహెబ్ ఉద్యోగులకు గౌరవ మర్యాదల నిచ్చేవారు. తమ ఇంటికి ఏదేని పనిపై పిలిచినప్పుడు కుర్చిలో కూర్చొమ్మని చెప్పి ఆ తరువాత పని గూర్చి మాట్లాడేవారు. ఎప్పుడైన ఏ ఉద్యోగినైన మందలించినచో వెంటనే వారి పట్ల ఆప్యాతను కనబర్చేవారు. కొన్ని సందర్భాలలో క్షమాపణలు కూడ కోరుతుండేవారు.

**EDITOR**
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
**SUB EDITOR:**
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

*The Weekly* **BADAR** *Qadian* బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

**POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 24 JAN 2019 Issue No. 04**

**MANAGER**
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

ఒకరోజు మియాఁ సాహెబ్ నాకు ఒక పనిని అప్పగించిరి, కాని నేను ఆ పని చేయలేనని సమాధానమిచ్చితిని. ఈ విషయంలో నేను తప్పిదము చేశాను. కాని వారు వెంటనే నన్ను ఆప్యాయతతో పిలిపించి ఇలా సమాధానం ఇవ్వకూడదని నచ్చజెప్పారు. మరల వారిట్లనిరి. కొంత కాలం వరకు నేను మోకాళ్ళ నొప్పుల వలన సమయానికి నేను కార్యాలయానికి చేరుకునేవాడిని కాదు. ఆలస్యమైనందుకు నా హాజిర్ పట్టికలో ఆలస్యపు గుర్తు పెట్టేవారు, అలా కొన్ని క్రాస్ గుర్తులను కలపి ఒకరోజు సెలవుగా లెక్కించేవారు. కావున మియాఁ సాహెబ్ స్వయముగా నా విషయంలో వకీలుల్ ఆలాకు ఇతనికి ఆరోగ్యం సరిగా లేదు కావున ఇతని విషయంలో క్రాస్ గుర్తులు పెట్టకూడదని షిఫారిస్ చేసినారు. మరల ఇట్లనిరి. మియాఁ సాహెబ్ పేద విద్యార్థుల పట్ల, నిరుధ్యోగుల పట్ల, వితంతువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించేవారు, విద్యార్థులకు స్కూల్ యూనిఫాం మరియు పుస్తకాలు కొనిఇచ్చేవారు, నిరుధ్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించుటకు లేఖలు వ్రాసేవారు.

ఘూనా మురబ్బి సిల్‌సిలలా ఎహ్‌సానుల్లాహ్ గారు ఈ విధముగా వ్రాసారు, వారి ఆధ్వర్యంలో వకాలతే ఇషాఅత్‌లో 9 సంవత్సరాలు పనిచేయు అవకాశం లభించింది. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను, గౌరవంను కల్గి ఉండేవారు, ఎంతో మృదువుగా తమ వద్ద పని చేయు సేవకులలో ఈ అభిమానాలను కల్పించేవారు, ఒకసారి వారు నన్ను పిలిపించి తమ ప్రక్కన కూర్చోపెట్టుకున్నారు, హుజూర్‌కు లేఖ వ్రాస్తున్నాను, ఇప్పుడే దానిని ఫ్యాక్స్ చేయాలి, ఆ తరువాత లేఖ వ్రాస్తు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అని వ్రాసి ఆ పదాలను కొంత సేపు వరకు చూస్తూనే ఉండిపోయారు, ఆ తరువాత ఎంతో భావోద్వేగంతో ఖిలాఫత్‌ను గూర్చి కొన్ని విషయాలను వినిపించారు.

వీరు తెల్పుచున్నారు, తమ క్రింద పని చేయు వారిపట్ల చాలా కరుణగా వ్యవహరించేవారు, ఎవరిని కూడ తమ ముందు నిలబడనిచ్చేవారు కాదు, కూర్చొమని కుర్చి ఇచ్చేవారు, అనారోగ్య స్థితిలో, బలహీన స్థితిలో కూడ వారి ముఖము ఎంతో కళకళలాడేది. ఒకవేళ ఎవరినైన కోపగించుకున్నచో తరువాత రెండు రోజులు వారిని బుజ్జగించేవారు, కొన్ని సార్లు సేవకులకే సిగ్గనిపించేది, వాస్తవానికి వారు కోపగించుకోవడం అంటే గట్టిగా మాట్లాడం. అంతకు మించి మరొకటి ఉండదు. కఠన పదాలు గాని మనస్సును నొప్పించే పదాలుగాని ఏమాత్రం వారు మాట్లాడేవారు కాదు. ఎవరైన ఇతరులను కోపగించుకున్నచో వారి పట్ల అయిష్టతను చూపించేవారు.

ముహమ్మద్ తల్హా గారు జామిఅలో హదీస్ మరియు రిసర్చ్‌శాఖకు ఇంచార్జ్. వారిట్లనిరి. రిసర్చ్ సమయంలో సుమారు ఒక సంవత్సరము పాటు నేను మరియు సయ్యద్ ఫయిదా మురబ్బి సిల్‌సిలా హజ్రత్ మియాఁ సాహెబ్ మిర్జా అనస్ అహ్మద్ గారి వద్ద హదీస్ పాఠాలు నేర్చుకునేవారము. అనారోగ్యముగా ఉన్నప్పటికి, ఇతర పనులు ఉన్నప్పటికి వారు ఏ రోజు కూడ హదీస్ క్లాస్‌ను బోధించకుండా ఉండేవారు కాదు. ఒకరోజు అరోగ్యం సరిగా లేనందున వారు కార్యాలయంనకు రాలేకపోయారు, అందుకని వారు మమ్ములను వారి ఇంటికే పిలిపించి హదీస్ క్లాసులు బోధించారు.

ఆసిఫ్ ఓవైస్ మురబ్బి సిల్‌సిలా ఇషాఅత్ గారిట్లు వ్రాసిరి, కొన్ని నెలల క్రితమే నాకు వకాలతే ఇషాఅత్‌కు బదిలీ అయినది. ఈ కొన్ని నెలలు నా జీవితంలో మరుపురాని గుర్తులు మిగిలాయి. అనుక్షణం మియాఁ సాహెబ్ గారు నా మంచి చెడులను ఎంతో జాగ్రతగా చూసేవారు, వారు నా కన్న 55 సంవత్సరాలు పెద్దవారైనను, ఏనాడు వారు నాకన్న పెద్దవారనే ఆలోచనను రానివ్వలేదు. ఎంతో మర్యాదగా మాట్లాడేవారు, పరిసరాలను ఆనందమయముగా మార్చుటకు అప్పుడప్పుడు హాస్యాన్ని పండించేవారు, వారు చేయగా మిగిలిన మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ అనువాదం నాకు అప్పగించడం జరిగింది. అంతటి వయస్సు, అంతగా అనారోగ్యం ఉన్నప్పటికి వారు తమ పనులను కొనసాగించడం ఎంతో గొప్ప విషయం. నిరుత్సాహం, పని అసంపూర్తిగా మిగులుతుందనే ఆలోచనలు వారి దరిదాపులకు కూడ వచ్చేవి కావు.

జామిఅ అహ్మదియ్య రబ్వా విద్యార్థి ముహమ్మద్ కాషిఫ్ ఇట్లు వ్రాసారు. ఖులఫాయే అహ్మదియ్యత్ కే ప్రైవేట్ సెక్రటరియాన్ అనే అంశంపై వ్యాసం వ్రాస్తున్నాను. ఈ క్రమంలోనే నేను గత కొన్ని నెలలుగా మియాఁ సాహెబ్‌ను కలిసేవాడిని, అల్ హంద్‌లిల్లాహ్, దేవుని దయ వలన వారు నా కొరకు చాలా విలువైన సమయాన్ని వెచ్చించారు. అనారోగ్యముగా ఉన్నప్పటికి వారు చాలా పెద్ద ఇంటర్వ్యూ ఇచ్చారు. ఒకసారి వారు ఎంతో ఉద్వేగంతో ఇలా అన్నారు, మానవుడు తన శక్తి సామర్థ్యలతో ఏమి సాధించలేడు. ఇదే నా జీవిత సారాంశం. అన్ని అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే సాధ్యమవుతాయి. మరియు ఖిలాఫత్‌తో అనుబంధం ఏర్పర్చుకోవడం వలనే సాధ్యం.

రబ్వా నుండి ఆసిఫ్ అహ్మద్ జఫర్ గారిట్లు వ్రాసారు, మృతి చెందుటకు ముందు వారు తాహిర్ హార్ట్ ఇన్స్టిట్యూట్‌లో చేరినారు, వారిని పరామర్శించుటకు నేను కూడ వెళ్ళాను, ఆ సమయంలో వారి ముఖమునకు మాస్క్ తగిలించి ఉంది, బహుశా అది ఆక్సిజన్‌కు సంబంధించినది కావచ్చు. ఎంతో బాధలో ఉన్నారు. నేను నన్ను పరిచయం చేసుకోగానే వారు స్వయముగా తమ మాస్క్‌ను తొలిగించి నాతో మాట్లాడారు. అప్పుడు నేను వారి ఆరోగ్యమును గూర్చి మాట్లాడుచూ, మియాఁ సాహెబ్ ఇన్షా అల్లాహ్ అల్లాహ్‌తాలా తప్పకుండా అనుగ్రహించును అని తెలిపాను. అందుకు మియాఁ సాహెబ్ గారు అల్లాహ్ తాలా తన వద్దకు పిలిపించుకోవడం కూడ దేవుని అనుగ్రహమే అనబడును కదా? అని అన్నారు. వారి పదాలు విని నేను ఆశ్చర్యపోయాను, ఈ స్థితిలో కూడ వారికి అల్లాహ్‌తాలాపై ఎంత అభిమానం, ఎంతటి విశ్వాసం. వారికి తమ మరణంను గూర్చి ఎలాంటి బాధ లేదు.

అనేక మంది ఖిలాఫత్ పట్ల వారికి గల అభిమానంను గూర్చి తెలిపారు, ఇందులో ఎలాంటి సంశయం లేదు. వారు చెప్పిన దాని కంటే ఎక్కువ అభిమానం వారికి గలదు. వారు తమ ప్రతి పనిలో, ప్రతి నడవడికలో ఈ విషయం ఉట్టిపడేది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా నన్ను నాజిరే ఆలా, అమీరే మఖామిగా నియమించినప్పుడు ఆ సమయంలో కూడ ఖిలాఫత్ పట్ల గల విధేయత వలన అమీర్ పట్ల పూర్తి విధేయతను ప్రదర్శించారు. ఎంతో గౌరవాన్ని ఇచ్చేవారు. నేను వయస్సులో వారి కన్న 13 నుండి 14 సంవత్సరాలు చిన్నవాడిని. అయినా కూడ వారు నాపట్ల చాలా విధేయతను చూపారు. ఆ తరువాత ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత కూడ వారు నా పట్ల చాలా విధేయతను చూపారు. విధేయతకు ఒక ఆదర్శముగా నిలిచారు.

అల్లాహ్ తాలా వారిని కరుణా, దయా ప్రపూర్ణముగా చూడును గాకా!, అల్లాహ్ తాలా అనుగ్రహం పొందుటకు వారు ఎంచుకున్న విధానంను, వారి కోరికను అల్లాహ్ తాలా స్వీకరించుగాకా!. వారి ప్రియుల సిన్నదిలో వారికి చోటును ప్రసాదించుగాకా!. వారి సంతానానికి కూడ ఖిలాఫత్ పట్ల సంపూర్ణ విధేయత చూపించే భాగ్యం కల్పించుగాకా!.

మిర్జా గులాం అహ్మద్ గారు మరణించినప్పుడు వారు ఒక స్వప్నంను చూశారు, ఆ స్వప్నంను నేను ఆ నాటి జుమా ప్రసంగంలో వినిపించాను. వారు నాకిట్లు వ్రాసిరి, మొన్న రాత్రి మిర్జా గులాం అహ్మద్ గారు మరణించిన సమయానికి ఇంచుమించు సమయంలో నేను ఒక కలను చూశాను. సోదరులు ఖుర్షీద్ మరియు మియాఁ అహ్మద్‌లు ఇరువురు అల్లాహ్ సన్నిదికి చేరుకున్నారు. అక్కడ వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంలతో కలుస్తున్నారు. ఆ సమయంలో నా మనస్సులో కూడ నాకు ఇలాంటి భాగ్యం లభించునట్లు అల్లాహ్ అనుగ్రహించుగాకా! అని కోరిక కల్గింది. అందుకని నేను అల్లాహ్ తాలాతో ఓ అల్లాహ్ ! నీవు నన్ను నీకూడ నీసన్నిదికి పిలిపించుకొనుము. అని దుఆ చేశాను. అప్పుడు అల్లాహ్ తాలా నీవు కూడ ముందుకు రా అని పిలిచెను. ఆ విధముగా అల్లాహ్ తాలా నాకు తన సన్నిదిలో స్థానంను కల్పించాడు. అల్లాహ్ తాలా ముందే తన కరుణాప్రపూర్ణతను గూర్చి ముందే వారికి ఖబురు చేశాడు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచును గాకా!, వారి సంతానాన్ని కూడ సత్యవంతులుగా, పుణ్యాత్ములుగా తీర్చుదిద్దును గాకా! (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz